# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 17, మే 2023 | 16 పేజీలు


## నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలి




2లో...

ముందస్తు ప్రణాళికతో నాణ్యమైన విత్తనాలు సకాలంలో రైతులకు అందేలా చర్యలు

వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



2 లో..

# నకిలీ విత్తనాల నియంత్రణకు చర్యలేవీ?

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : వానాకాలం సీజన్ సమీపిస్తుండడంతో మళ్లీ ఈసారి కూడా నకిలీ పత్తి విత్తనాల జోరు కనిపిస్తుంది. దళారులు ముందు చూపుతో రహస్యంగా నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అంట గట్టేందుకు ప్రణాళిక చేస్తున్నారు. ప్రతి ఏటా జిల్లాలో సీజన్‌కు ముందు నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం, కేసులు నమోదు చేయడం పరిపాటిగానే మారుతుంది.

ఇప్పటికే రైతులు వేసవి దుక్కులు, సేంద్రీయ ఎరువుల తరలింపు పనుల్లో నిమగ్నమ య్యారు. నెల రోజుల్లో రైతులు విత్తనాలు, ఎరువులను కొను గోలు చేసే అవకాశం ఉంది.

**గ్రామాల్లోకి చేరుతున్న నకిలీ పత్తి విత్తనాలు**

## నెల రోజుల్లో ఆడిట్ అభ్యంతరాలను పరిష్కరించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...






# కరీంనగర్‌కు స్మార్ట్ లుక్

- పునరుద్ధరణ పనులకు మంత్రి భూమి పూజ
- నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతాం
- రూ.1 కోటితో చేపట్టే డివైడర్ల పునరుద్ధరణ పనులకు మంత్రి గంగుల భూమి పూజ



2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలో 14.5కిలో మీటర్ల బిటి రోడ్డు ధ్వంసమైన డివైడర్లను పునరుద్ధరణ పనులను రూ.1కోటిలతో చేపడుతున్నట్లు మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. మంగళవారం కోర్టు చౌరస్తాలో పునరుద్ధరణ పనులకు నగరం ఏర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు.






## డెంగ్యూ వ్యాధి నిర్మూలన అవగాహన ర్యాలీ



2వ పేజీలో...




# నకిలీ విత్తనాల నియంత్రణపై చర్యలేవీ?

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో తొలకరి వర్షాలకే పత్తి, వరి పంటలను వేస్తారు. ఈ నెల చివరిలో తొలకరి వర్షాలు కురిస్తే విత్తేందుకు ఎరువులు, విత్తనాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ యేడు సకాలంలోనే సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించడంతో రైతులు వానాకాలం పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడు వర్షాధారంగా పండించే పత్తి పంటలకు మద్దతు ధర భారీగా పెరగడం, ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడం, ప్రభుత్వం ఈ పంటను ప్రోత్సహించడంతో ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పర్యావరణం దెబ్బతినడంతో పాటు రైతులకు అన్ని రకాల నష్టం కలిగించే బీటీ-3 పత్తి విత్తనాలపై ప్రభుత్వం నిషేధం విధించినా రైతులు మాత్రం సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. ఇదే అదునుగా దళారులు గట్టు చప్పుడు కాకుండా అమ్మేందుకు సిద్ధమవుతున్నారు.

### ముందు చూపు లేని అధికారులు:

నకిలీ విత్తనాల సరఫరాను అరికట్టేందుకు అధికారులకు ముందు చూపు కరువవుతుంది. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందంగా వ్యవసాయ శాఖ అధికారుల తీరు కనిపిస్తుంది. వానాకాలం సీజన్ దగ్గర పడడంతో వ్యాపారులు, రైతులు విత్తనాలు, ఎరువులపై దృష్టిసారిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఏటా జిల్లాలో నకిలీ విత్తనాల దందా వెలుగు చూస్తూనే ఉంది. అయినా అధికారులు కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టడం లేదు. పోలీసులు, వ్యవసాయశాఖ అధికారుల సమన్వయంతో టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా సరిహద్దులు, ఫర్టిలైజర్ దుకాణాలపై ప్రత్యేక దృష్టిని సారించాల్సి ఉంటుంది. నిషేధిత బీటీ - 3 పత్తి విత్తనాలపైనే రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటే కలుపు నివారణ లేకుండా పంట దిగుబడులు చేతికి వచ్చే అవకాశం ఉన్న బీటీ - 3 కోసం ఆసక్తి చూపుతున్నారు. కొన్నేళ్లుగా ఈ విత్తనాలను ప్రభుత్వం నిషేధించినా అమ్మకాలు మా త్రం కొనసాగుతున్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారులు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని విక్రయించేందుకు కొందరు వ్యాపారులు గ్రామాల్లో ప్రతినిధులను నియమించుకుని వారి ద్వారా రైతులకు అందజేస్తున్నారు. ఏజెంట్లకు ఎంతో కొంత కమీషన్ ఆశచూపుతూ విక్రయాలు పెంచుకుంటున్నారు. రైతుల డిమాండ్‌ను బట్టి ఆయా గ్రామాల్లో నకిలీ విత్తనాలను నిల్వ చేస్తున్నట్లు తెలుస్తుంది.

### రహస్యంగా దిగుమతి:

వ్యాపారులు నిషేధిత పత్తి విత్తనాలను గుట్టుచప్పుడు కాకుండా ఇతర రా ష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. గతంలో పట్టుబడిన నకిలీ విత్తనాలన్నీ ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల నుండి తరలించినవేనని అధికారులు పేర్కొంటున్నారు. వ్యాపారులు అదును చూసి వివిధ మార్గాల్లో సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. స్థానిక ంగా నిల్వ చేసుకున్న పత్తి విత్తనాలను రహస్యంగా ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లలో గ్రామాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు అప్రమత్తమైనట్లు కనిపించడం లేదు.

# నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలి

మొదటి పేజి తురువాయి..



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాల్లో ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందేవిధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, డిజిపి అంజనీ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పోలీసు వాఖ ఉన్నతాధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై వ్యవసాయ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించగా, సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి డిసిపి వైభవ్ గౌక్వాడ్‌తో కలిసి పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు, కోట్లాది మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని, గడిచిన 9 ఏళ్లల్లో వ్యవసాయ రంగానికి దాదాపు 4.5లక్షల కోట్లు కేటాయించారని, దేశంలో మనకంటే రెండు, మూడు రేట్లు పెద్ద రాష్ట్రాల్లో సైతం ఇంత భారీగా ఖర్చు చేయలేదని అన్నారు. రతెలంగాణ ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, సమయానికి అందించడంతోపాటు పంట దిగుబడి అధికంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నకిలీ విత్తనాల విక్రయాలను ఉక్కు పాదం మోపి అరికట్టాలని సూచించారు. దేశానికే విత్తన బండాగారంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. క్షేత్ర స్థాయిలో అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్‌ను వెంటనే పరీక్షించాలని అన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టుఓ సర్వేలెన్స్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి డి.ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సి.జగన్మోహన్ రెడ్డి, డిసిఓ మైకేల్ బోస్, అసిస్టెంట్ డివిజనల్, మండల వ్యవసాయాధికారులు, తదితరులున్నారు.

# డెంగ్యూ వ్యాధి నిర్మూలన అవగాహన ర్యాలీ

మొదటి పేజీ తురువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జాతీయ డెంగ్యూ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈర్యాలీ జిల్లా ఆసుపత్రి నుంచి అయ్యప్ప టెంపు చౌరస్తా వరకు నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి ధరి చేరకుండా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతీ శుక్రవారం డ్రైడేను పాటించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, కౌన్సె లర్లు పి.చంద్రశేఖర్, ఎన్.స్వరూప, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్.రాజమౌళి, డాక్టర్ మహేందర్, డాక్టర్ లావణ్య, డాక్టర్ శ్రావణ్ బస్తీ దవఖానా వైద్యులు పాల్గొన్నారు.



# లారీలు రాక రోడ్డు ఎక్కి రాస్తారోకో చేసిన రైతులు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రానికి గత ఐదు రోజుల నుండి లారీలు రాకపోవడంతో మంగళవారం రైతులు రోడెక్కి రాస్తారోకో చేశారు. సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్ వెళ్ళే రహదారి పై బస్సుల ప్రైవేటు వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. అనంతరం రైతులు మాట్లాడుతూ.... ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిందని సంతోషంగా ఉన్న రైతులకు ఆకాల వర్షాలతో రాళ్ళ వర్షాలతో తీవ్ర నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజుల క్రితం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. వరి ధాన్యం కొనుగోలు నత్త నడకన జరగడమే కాకుండా వరి ధాన్యం కాంటాలై ఐదు రోజులు గడుస్తున్న ఇంత వరకు లారీలు రాకపోవడంతో రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ధాన్యం బస్తాలు లారీల్లో ఎక్కించేంత వరకు రైతులదే బాధ్యతని ఐకెపి నిర్వాహకులు తెలపడంతో ఐదు రోజుల నుండి లారీలు రాకపోవడంతో దిక్కుతోచక రోడెక్కమన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని ప్రజా ప్రతినిధులు అధికారులు గొప్పలు చెప్పి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి వచ్చిన ప్రజా ప్రతినిధులు అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్న కూడా కొనుగోలు కేంద్రాల వైపు కన్నెత్తి చూడడం లేదని రైతులు ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. మండలంలోని కొనుగోలు కేంద్రాలకు అధికారులు ఎందుకు రావడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఐకెపి కొనుగోలు కేంద్రాలకు లారీలను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. తూకం వేసిన వరి ధాన్యాన్ని తరుగు లేకుండా దించుకుంటామని అధికారులు వచ్చి హామీ ఇస్తేనే రాస్తారోకో నిలుపుతామని రైతులు పోలీసులకు తెలిపారు. పోలీసులు వచ్చి నచ్చజెప్పిన కూడా రైతులు వినలేదని, రాస్తారోకో లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కరీంనగర్‌కు స్మార్ట్ లుక్

మొదటి పేజి తురువాయి..



మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.110కోట్లతో నగరంలో 14.5 కిలోమీటర్ల బిటి రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగింది అని అన్నారు. మున్సిపల్ వాటర్ పైప్ లైన్ లీకేజ్ వలన ట్రాఫిక్ సిగ్నల్స్ కోసం తవ్వడంతో, పలుచోట్ల గుంతలు పడ్డాయని, ప్రమాదాల వలన డివైడర్లు కూలిపోవడం జరిగిందని, వాటి పునరుద్ధరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5.50 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. దానిలో భాగంగా రూ.1 కోటి డివైడర్ల సుందరీకరణ కోపింగ్ పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు. గతంలో కోపింగ్ స్క్వేర్ మోడల్‌లో ఉండే అని దానిని ఆఫ్ కర్వ్ మోడల్‌గా తీర్చిదిద్దామని అన్నారు. గతంలో రోడ్డు పనులు రెన్యువల్ చేయాలంటే 15 నుండి 20 సంవత్సరాలు పట్టేదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాలకి మళ్లీ రోడ్ల పునరుద్ధరణ తర్వాత నగరం మొత్తం మళ్లీ బీటీలు వేస్తామని వెల్లడించారు. బీటీ రోడ్డు నిర్మాణం అనంతరం రోడ్ సేఫ్టీతో వైట్ జీబ్రా మార్కింగ్, స్టడ్స్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు దిండిగాల మహేష్, తోట రాములు, గుగ్గిల జయశ్రీ, శ్రీనివాస్, గందే మహేష్, పవన్, శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ సాంబశివరావు, డి.రవీందర్, ఏఈ లక్ష్మణ్‌రావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో అడిట్ అభ్యంతరాలను పరిష్కరించాలి

మొదటి పేజి తురువాయి..

**సిరిసిల్ల బ్యూరో, మే 16, ప్రభాతవార్త:** రాబోయే నెల రోజుల్లో ప్రభుత్వ శాఖల పరిధిలో ఉన్న అడిట్ అభ్యంతరాలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి అడిట్ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, మార్కెటింగ్, పంచాయితీ శాఖల పరిధిలో ఎక్కువ అడిట్ అభ్యంతరాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే సంబందిత అధికారులు స్పందించి అట్టి అభ్యంతరాలను నెల రోజుల్లో సరైన పత్రాలతో కూడిన వివరణను అడిట్ బృందానికి అందజేయాలని తెలిపారు. తిరిగి నెల రోజుల్లో మరో సమావేశం నిర్వహిస్తామని అప్పటి వరకు అడిట్ అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ గౌతం రెడ్డి, దేవాదయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, జిల్లా అడిట్ అదికారి బి స్వప్న, ముఖ్య ప్రణాళిక అధికారి బి శ్రీనివాస చారి, పంచాయితీ అధికారి రవీందర్, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీల పసిపిల్లల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### - అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సైదాపూర్, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని వెన్కెపల్లి గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే పిల్లల ఎదుగుదల పర్యవేక్షణ రోజు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తో పాటు తెలంగాణ రాష్ట్ర ఎంపిపిల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు స్థానిక ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.... గర్భిణీలు బాలింతలు, పిల్లల యొక్క బరువులు, ఆహారపు అలవాట్లు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతల గురించి వివరించడం జరిగింది. లోప పోషణతో బాధపడుతున్న పిల్లల వివరాలు వారి తల్లులను అడిగి తెలుసుకున్నారు. బాలామృతం యొక్క విశిష్టత గురించి తెలిపారు. ఈ యాప్‌లో గర్భిణీ బాలింతలు కిషోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా ఉన్నాయని తెలిపారు. సిడిపిఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ లోప పోషణ ఉన్న పిల్లల యొక్క పిల్లల పెరుగుదల గురించి వివరించి చెప్పారు. డిహెచ్‌ఎంఓ లలితా దేవి పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. అలాగే మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ ఈ రెండు కాళ్ళ పిల్లలు లాగా పని చేస్తున్నాయని చెప్పారు. సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగే గ్రోత్ మానిటరింగ్ డే ప్రోగ్రాం మేమందరం తరచుగా హాజరువుతాయని, పిల్లల గురించి కూడా అడిగి తెలుసుకుంటున్నామని చెప్పారు. డిఈవో జనార్ధన్ రెడ్డి, ఐసిటిఎస్ జిల్లా సంక్షేమ అధికారి కె. సబిత, గ్రామ సర్పంచ్ గణేష్, ఎంపిటిసి ఓదెలు, ఎమ్మార్వో బావుసింగ్, ఎంపిడివో పద్మావతి, ఏసిడిపిఓ మణమ్మ, ఎంఈవో వెంకట నరసింహ రెడ్డి, వైద్యాధికారి అరుణ్ కుమార్, సూపర్‌వైజర్ స్వరూప, జ్యోతి, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ నాగరాజు, కో ఆర్డినేటర్ ప్రవీణ్, కో ఆర్డినేటర్ నాగరాజు, ఏఎన్ఎంలు అంగన్‌వాడీ టీచర్లు హాజరయ్యారు.



# ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతి

**చివరి గింజ వరకు రైతుల వద్ద నుంచి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు**

**4.56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళికలు తయారుచేశాం**

**ప్రతి మండలానికి జిల్లా అధికారి ప్రత్యేకంగా నియమించి క్షేత్రస్థాయిలో పరిశీలన**

**రైస్ మిల్లుల వద్ద 24 గంటల వ్యవధిలో ధాన్యం దిగుమతి చేసేలా చర్యలు**

**రైస్ మిల్లుల వద్ద తూకంతో కోత పెడితే కఠిన చర్యలు**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

చివరి గింజ వరకు రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.





మంగళవారం ధాన్య కొనుగోలు ప్రక్రి యపై జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని స్టేట్ ఛాంబర్‌లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు విద్యాసాగర్‌రావు,డాక్టర్ సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష సంగీత సత్యనారాయణతో కలిసి రివ్యూ నిర్వహించారు.యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి జిల్లాలో జరుగుతున్న పనుల వివరాలను కలెక్టర్ మంత్రికి వివరించారు.అనంతరం క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి పాత్రికేయుల సమా వేశం నిర్వహించి ధాన్యం కొనుగోలుపై నిర్వ హించిన సమావేశం గురించి వివరించారు.అకాల వర్షాల కారణంగా వచ్చిన ఇబ్బందులకు సిఎం కెసిఆర్ వెంటనే స్పందించి,రైతులకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకున్నామని ,పంట నష్టపోయిన వారికి ప్రతి ఎకరానికి రూ.10 చొప్పున మొదటి విడత మంజూరు చేశామని అన్నారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ప్రతి సంవత్సరం దాదాపు పదివేల కోట్లు ఖర్చు చేస్తూ 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని,నీటి తీరువా రద్దు చేసి ఉచితంగా సాగునీరు అందిసు_న్నామని రైతుబంధు,భీమా పథకాలు అమలు చేస్తున్నామని,సకాలంలో ఎరువులు, విత్తనాలు సరఫరా చేస్తున్నామని తెలిపారు .ప్రభుత్వం తీసుకుంటున్న రైతు సంక్షేమ చర్యలు కారణంగా 2014తో పోలిస్తే చాలా రేట్లు పంట విస్తీర్ణం పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో 410 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 4 లక్షల 56వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళికలు తయారు చేశామని,జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 59 వేల 626 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని,గత సంవత్సరం 74,929 హెక్టార్ల సాగు జరగ్గా ఈ సంవత్సరం 1 లక్ష 12 వేల 040 సాగు జరిగింది,37,111 హెక్టార్లలో ఎక్కువ సాగు జరిగిందని మంత్రి తెలిపారు .రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేస్తామని,ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.రైస్ మిల్లర్ల వద్ద స్థలం సమస్య ఉండటం,క్షేత్రస్థాయిలో కొన్ని ఇబ్బం దులు ఉండటం వల్ల రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడిలో కొంత ఆలస్యం జరిగిం దనిక, ఇకనుంచి ఆ సమస్యలను పరిష్క రించేందుకు చర్యలు తీసుకున్నామని,ప్రతి మండ లానికి జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న,చిన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు.రైస్ మిల్లుల వద్ద 24 గంటల్లో లారీ నుంచి ధాన్యం దిగుబడి చేసుకునేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని,జిల్లా కలెక్టర్,అధికారులు ప్రతిరోజు పర్యవేక్షిస్తూ



సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని,రైతులను ఇబ్బంది పెట్టే రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ధాన్యం కొనుగోలు కేంద్రంలో వేసిన తూకం కొనుగోలు కేంద్రాల వద్దకోత పెడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిబంధనలు తూచా తప్పకుండా అమలు చేయాలని మంత్రి పేర్కొన్నారు .రైతుల అంశంలో ప్రతిపక్షాలు, అనవసరపు రాజకీయం చేస్తున్నాయని,ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తక్కువ పంట విస్తీర్ణం ఉన్నప్పటికీ సరైన సమయంలో ఎరువులు,విత్తనాలు పంపిణీ చేయలేదని కరెంటు ఇబ్బందులతో రైతులు అనేక ఇబ్బందులకు గురైన విషయం అందరికీ తెలుసని మంత్రి గుర్తు చేశారు.దేశంలో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని,అనేక రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తివేసారని,పక్క రాష్ట్రాల్లో 15 కిలోలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కఠినంగా వ్యవహరిస్తామని,ప్రతి మండలంలో ప్రత్యేక అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ రైతులకు ఎప్పటి కప్పుడు సమస్య పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన, పలు ప్రారంభోత్సవాలు

## హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండలంలో వివిధ గ్రామాల్లో మంగళవారం రోజున పలు ప్రారంభోత్సవాలతో బాటు అభివృద్ధి పనులకు హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా లంబాడిపల్లి నుండి ముదిమాణిక్యం గ్రామం వరకు 33లక్షల యాభై వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చిగురుమామిడి, రేకొండ గ్రామాల్లో నిర్మాణాలు పూర్తి అయిన స్మశాన వాటికల ప్రారంభోత్సవం కూడా ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పెట్టుకుందని, ఏరాష్ట్రంలో చేయని అభివృద్ధి



పనులు మన తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో చేసి చూపెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ రమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు సాంబారి కొమురయ్య, రామోజు కృష్ణమాచారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో మరణించిన యువకుడు

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన బావండ్ల నవీన్ (25)అను యువకుడు సోమవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నవీన్ సోమవారం రోజున మద్యాహ్నం కొత్తపల్లికి వెళ్ళి తిరిగి రాత్రి సమయంలో ఇంటికి ముల్కనూర్‌కు తన ద్విచక్రవాహనంపై (ఏపీ 15బీఎన్ 6953) వస్తుండగా మోడల్ స్కూల్ దాటిన తరువాత క్రాసింగ్ వద్ద చర్చి సమీపంలో గల మిషన్ భగీరథ గేట్‌వాల్ సిమెంట్ బిళ్లకు బైక్ అదుపు తప్పి ఢీకొన్న ఘటనలో రోడ్డుపై ఎగిరిపడగా తలకు బలమైన రక్త గాయాలు కాగా వెంటనే కరీంనగర్ హాస్పిటల్‌కు పంపగా అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్ నుండి వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించినప్పటికి చికిత్స పొందుతూ మంగళవారం రోజున చనిపోయినట్లు వారు తెలిపారు. మృతుడి తల్లి గౌరవ్వ ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై సామల రాజేష్ తెలిపారు. క్రాసింగ్ వద్ద గల మిషన్ భగీరథ గేట్‌వాల్ ప్రమాదకరంగా ఉన్నందున తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

## దుబాయ్‌లో యువకుడి మృతి, స్వగ్రామానికి చేరుకున్న మృతదేహం



*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన యువకుడు అన్న రాజ్‌కుమార్ (43) గత కొన్ని సంవత్సరాలుగా జీనవనోపాధి నిమిత్తం దుబాయ్‌కు వలస వెళ్ళి కుటుంబాన్ని పోషించకుంటున్నాడు. ఈ క్రమంలో దుబాయ్‌లో ఉన్న రాజ్‌కుమార్ ఈనెల 03వ తేదీన చనిపోయినట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. రాజ్‌కుమార్ మృతదేహం చూడటానికి మంగళవారం రోజున స్వగ్రామం చిగురుమామిడి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు, మిత్రుల రోదనలు మిన్నంటాయి. బుధవారం రోజున అంత్యక్రియలు జరుగుతాయని బంధువులు తెలిపారు.

## డెంగ్యూ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఎలిగేడు వైద్యాధికారి నిస్సిక్రిష్టినా**

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



ప్రజలు డెంగ్యూ వ్యాదిపై అపోహలు పడకుండా వైద్య పరీక్షలు ద్వారా నిర్ధారణ చేసుకొని మందులు వాడితే డెంగ్యూ వ్యాధి నయమ వుతుందని వైద్యాధికారి నిస్సిక్రిష్టినా అన్నారు. మంగళ వారం జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్క రించుకొని ఎలిగేడు మండల కేంద్రంలో ధూళికట్ట,సుల్తాన్‌పూర్ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి దోమల వల్ల ప్రభలుతుందని దోమకాటు వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎద్యుకేటర్ రాజేశ్వరి,దేవితో పాటు వైద్యసిబ్బంది,ఆశాలు పాల్గొన్నారు.

# కోరుట్ల బంద్ విజయవంతం

**కోరుట్ల, ప్రభాతవార్త**

జగిత్యాల రూరల్ ఎస్సై అనీల్‌కుమార్‌ను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మైనార్టీ సంతుష్టికరణ హిందూ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం కోరుట్ల బంద్‌కు పిలుపునివ్వగా పట్టణ వ్యాపారస్థులు, ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ మధ్య జరిగిన పలు సంఘటనల్లో బాధితులకు సరైన న్యాయం దక్కకపోగా, మతం ఆధారంగా, మైనార్టీ సంతుష్టికరణ ధోరణిలో కనీస విచరణ చేయకుండా, నిజానిజాలు తెలుసుకోకుండా జగిత్యాల రూరల్ ఎస్సై అనీల్‌ను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. సమాజాని రక్షించే స్థానంలో ఉన్న ఎస్సై లాంటి ప్రభుత్వ ఉద్యోగుల విషయంలోనే కనీస విచారణ జరపకుండా ఏకపక్ష ధోరణితో అనా యయంగా వ్యవహరించడం, సామాజిక న్యాయ సూత్రాలకు పూర్తి విరుద్ధమని, ఒక ప్రభుత్వ ఉద్యోగికే సరైన న్యాయం జరుగకపోతే సామాన్య ప్రజలకు ఏ విధంగా న్యాయం జరుగుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునారావృతం కాకుండా చూడాలని, సస్పెండ్



చేసిన ఎస్సైని తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెట్‌పల్లి శంకర్, సురభి నవీన్‌కుమార్, సుదవేని మహేష్, తిరుమలవాసు, మల్లేశం, పీసరి నర్సయ్య, పెండెం గణేష్, మాడవేని నరేష్, దాసరి రాజశేఖర్‌లతోపాటూ విశ్వహిందూ, భజరంగ్‌దళ్, యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఐటీ కంపెనీ ఇంటర్వ్యూస్



**కోరుట్ల, ప్రభాతవార్త**

రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సహకారంతో కోరుట్ల నియోజకవర్గ కేంద్రానికి వీవీపై ఇండియా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కోరుట్ల నియోజకవర్గ నాయకులు డాక్టర్ సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కోరుట్లలో ఏర్పాటు కానుంది. అట్టి కంపెనీలో ఉద్యోగ భర్తీ కొరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు కంపెనీ నిర్వాహకులు ఇంటర్వ్యూస్ చేపట్టారు. ఈ ఇంటర్వ్యూస్‌లో సుమారు 3వందల మంది హాజరయ్యారు. హాజరైన వారికి మొదటగా పరీక్షలు చేపట్టి, అనంతరం ఇంటర్వ్యూస్ తీసుకున్నారు. ఇంటర్వ్యూస్‌లో సెలక్టైన వారికి మూడు రోజుల్లో అపాయింట్‌మెంట్ లేటరు ్ల ఇవ్వనున్నారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ. 15వేల నుండి 40వేల వరకు జీతాలుంటాయని కంపెనీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ స్థాయిలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ఈ శిబిరం ఏర్పాటు చేశామని, ఇంటర్వ్యూస్‌లో సెలక్ట్ కానీ వారికి సైతం మరొక కంపెనీలో ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఉద్యోగాలకు సెలక్టైన నిరుద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఎంపీపీ తోట నారాయణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఒకరోజు శిక్షణ



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని పివి.నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిదా ్యలయం పశువైద్య కళాశాలలో భారత్ వ్యవసాయ పరిశోధన మండలి, న్యూఢిల్లీ సౌజన్యంలో పట్టణానికి చెందిన కళాశాల సిబ్బంది మండలంలోని ధర్మారం, పైడిమడుగు గ్రామ రైతులకు ఒక రోజు శిక్షణా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంజు పిట్టల పెంపకం, పోషణపై అవగాహన కల్పించారు. కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ టి.మాధవరాజు మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ తరగతులు మరిన్నీ చేపడుతామని, కంజు పిట్టల పెంపకంలో అదనపు ఆధాయం పొందవచ్చన్నారు. స్వయం ఎస్సీ, ఎస్టీ సెల్ ఇంచార్జ్, ప్రోగామ్ ఆర్గనైజర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ కంజు పిట్టల పెంపకం ప్రస్తుం ఫారాల మాదిరిగా ఎక్కువ సంఖ్యలో రైతులు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ, సకారం, శ్రీదేవి, లక్ష్మి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీల ఏర్పాటు

**కోరుట్ల, ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల కోర్టు ఆవరణలో కోర్టుకు హాజరయ్యే కక్షీదారులు కూర్చోడానికి సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ గుంటుక చంద్రప్రకాష్ మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షీదారులకు ఎలాంటి ఇబ ్బందులు కలుగకుండా బెంచీలు ఏర్పాటు చేయడం జరిఇందన్నారు. బెంచీలు ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ సభ్యులకు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బద్ది నర్సయ్య, బైరి విజయ్‌లు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో కోర్టు సూపరెండెంట్ మురళి, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గంద్ర అజయేందర్‌రావు, గుంటుక మహేష్, రీజినల్ చైర్మెన్ ఉషాకిరణ్, జోన్ చైర్మెన్ చాప వందన, రీజినల్ మాజీ చైర్మెన్ చాప కిశోర్, బార్ అసోసియేషన్, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఒకే కాన్పులో ముగ్గురు పిల్లల జననం



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని సాహితీ మెటర్నరీ ఆస్పత్రిలో మంగళవారం స్థానిక రహీంపురకు చెందిన సనా అనే గర్భిణీ మహిళ ఒకే కాన్పులో ఇద్దరు మగ, ఒక ఆడ శిశువులకు జన్మనిచ్చింది. ఆ మహిళ మొదటి కాన్పులో ఒక బాబు, రెండవ కాన్పులో ఒక బాబు, మూడవ కాన్పులో ఇద్దరు మగ, ఒక ఆడశిశువులను జన్మనిచ్చింది. తల్లితో పాటూ బిడ్డలు సైతం ఆరోగ్యంగా ఉన్నారు.

## ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం



**కథలాపూర్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. కనుల పండుగా స్వామి కళ్యాణం చేపట్టారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ డాక్టర్ గోలి మోహన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గోలి మోహన్ వేములవాడ నియోజకవర్గంలో ఎంతో మంది యువతకు చదువు, ఉపాధి పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఎంతో మందిని కాపాడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి విఫలమయ్యాని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఆర్.అక్బర్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు ప్రభుత్వాలు దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కమీషన్‌ల ప్రభుత్వాలు నడుపుతూ ప్రజల జీవితాలను దుర్భర స్థితికి తీసుకుచ్చారన్నారు. మోడా ఎన్నికల్లో నల్లధనాన్ని వెనక్కు తెచ్చి ప్రతి పేదవాడికి అకౌంట్ పదిహేను లక్షల రూపాయాలు వేస్తానని చెప్పి మాటతప్పారన్నారు. ఈ రెండు ప్రభుత్వాల పాలనలో పేద,మధ్య తరగతి ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. పేద ప్రజలకు న్యాయం జరుగాలంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాంద్‌పాషా, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన, శిక్షణ



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పశువైద్య కళాశాలలో సీపీఆర్‌పై అవగాహన, శిక్షణ కార్యక్రమం జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ సౌజన్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ టి.మాధవరావు మాట్లాడుతూ సీపీఆర్ అనేది ఒక ప్రాణప్రధానమైన ప్రక్రియని, ఆపదలో ఉన్నప్పుడు వైద్య సేవలు అందుబాటులో లేనపుడు ప్రతి పౌరుడు కనీస జీవ ఊతం కోసం ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వైద్యాధికారి డాక్టర్ రాజిత్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణదైవ, డాక్టర్ సురేష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# ఫ్యామిలీ పెన్షనర్స్ ప్రయోజనాలపై వివరణాత్మక ఉత్తర్వులు

**జగిత్యాల,ప్రభాతవార్త :**



ప్రభుత్వ సర్వీసులో ఉన్న ఉద్యోగి/ఉద్యోగిని మరణిస్తే వారి కుటుంబాలకు ప్రభుత్వ ప్రయోజనాలపై వివరణాత్మక ఉత్తర్వుల వివరాలను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. 1. భర్త ఉద్యోగి అయితే భార్యకు ఫ్యామిలీ పెన్షన్ ఆమె చనిపోయే వరకు లేక తిరిగి వెళ్లి చేసుకొన్నంత వరకు,ఏది ముందు సంభవిస్తే అంత వరకు,భార్య ఉద్యోగి అయితే భర్తకు ఫ్యామిలీ పెన్షన్ అతను చనిపోయేంత వరకు,తిరిగి పెళ్లి చేసుకొన్నంత వరకు ఏది ముందు సంభవిస్తే అతను చనిపోయేంత వరకు. 2. కుమారుడికి ఫ్యామిలీ పెన్షన్ మంజూరుకు అతనికి 25 సంవత్సరాలు నిండే వరకు లేక అతను సంపాదన ఆర్జించే వరకు ఏది త్వరగా సంభవిస్తే అప్పటి వరకు. 3. కూతుర్లకు ఫ్యామిలీ పెన్షన్ చెల్లింపునకు వారికి పెళ్లి అయ్యేంత వరకు. 4. కొడుకులు, కూ తుళ్లు,అంగ విక లాంగులు, మానసిక విక లాంగులు అయిన వారు ఎంత వయస్సు వచ్చినా సొంతంగా సంపాదించలేని పరిస్థితుల్లో వారు జీవించి ఉన్నంత వరకు ఫ్యామిలీ పెన్షన్‌కు అర్హులు. 5. అంగ వికలాంగులు /మానసిక వికలాంగులు, ఒకరి కంటే ఎక్కువ మంది ఉంటే మొదటి వ్యక్తి ఫ్యామిలీ పెన్షన్‌కు అర్హత కోల్పోయిన తర్వాత, రెండవ వారికి ప్రయోజనం చెల్లించాలి. 6. కవల పిల్లలకు పెన్షన్ చెల్లించాల్సిన సందర్భంలో ఇద్దరికి సమానంగా వాటా చెల్లించాలి. 7. కవల పిల్లల్లో ఒకరు పెన్షన్‌కు అనర్హత ఉంటే అతని వాటా వేరొక కవలకు చెల్లించాలి. 8. ఇద్దరు కవలలు అనర్హులుగా ఉంటే తరువాత ఉన్నవారికి ఫ్యామిలీ పెన్షన్ చెల్లించాలి. 9. మైనర్ పిల్లలకు ఫ్యామిలీ పెన్షన్ వారి గార్డియన్ ద్వారా చెల్లించాలని వివరణాత్మక ఉత్త ర్వులను మరణించిన ఉద్యో గుల కుటుంబాలకు చెందిన వారు కోరుతు న్నందున సమాచారం కోసం హరి అశోక్‌కుమార్ తెలిపారు.

## వృద్ధులకు అన్నదానం

**జగిత్యాల,ప్రభాతవార్త :**



ఇట్టే అండాలమ్మ రామ కిష్టయ్య 12 సంవత్సరాల స్వర్గారోహణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున స్థానిక గుట్ట రాజేశ్వర ఆవరణలోని శివ గాయత్రి అనాధ వృద్ధ ఆశ్రమంలో వారి కుమారులు ఇట్టే ప్రభాకర్, ఇట్టే చక్రధర్, ఇట్టే సురేందర్ కలసి వృద్ధులకు అన్నదానం, బెడ్ షీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇట్టే అండాలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, సూరజ్ శివశంకర్, అనుమల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో పెద్దూర్ బాబాజినగర్ లో కట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మిరాజం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ బాలికలు వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని వేసవికాలంలో నిర్వహించే కార్యక్రమాలను సద్వినియెగం చేసుకోవాలని అన్నారు. కుట్ట మిషన్‌తో స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. మహిళల పట్ల జరుగుతున్న వివక్షను అంతం చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి వివిధ రకాలైనటువంటి పథకాలను షీటిం విమెన్ హెల్ప్ నెంబర్లు 181 తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సత్తయ్య, సిరిసిల్ల సిడిపివో అలెఖ్య, దివ్య అంగనివాడి టీచర్‌లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణానికి భూమిపూజ

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో అంగన్‌వాడీ పాఠశాలలో ప్రహారీ గోడ నిర్మాణానికి ఎంపిపి మారు సాయిరెడ్డి సర్పంచ్ లింగారెడ్డితో కలిసి భూమిపూజ చేసి మంగళవారం పనులు ప్రారంభించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సహకారంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇట్టి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రూ. 1లక్ష నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రాంరెడ్డి, కార్యదర్శి రవి, కారోబార్ రాములు, వార్డు సభ్యులు ధర్మేంద్ర, సాయన్న, దేవయ్య, శంకర్, రాజేశ్వర్, లక్ష్మిరాజం, దీప, కవిత, సురేష్, తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్‌లో కుస్థాపూర్ విద్యార్థినికి రాష్ట్ర స్థాయి మార్కులు

### -ఘనంగా సన్మానించిన లయన్స్‌క్లబ్

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామానికి చెందిన ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు కుమార్తె నునావత్ మణిమాల ఇంటర్మీడియట్‌లో రెండవ ర్యాంక్ (990/1000) రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినిని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సిరిపూర్ గ్రామ పంచాయితీలో సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్ సమక్షంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో డాక్టర్ కావాలన్నదే తన లక్ష్యమని విద్యార్థిని మణిమాల తెలపగా ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోని చదవాలని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డా. స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పెంట రవి, తదితరులు పాల్గొన్నారు.

# వంజరి సమాజ సంక్షేమానికి చేయూత నివ్వాలి

### రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యాక్షులు మాస్టర్ శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్(వంజరి)ల విజ్ఞప్తి జగిత్యాల ఎమ్మెల్యేను సన్మానించిన రాష్ట్ర వంజరి సంఘం నాయకులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి రంగాల్లో తీవ్ర వెనుకబాటుతనాన్ని అనుభవిస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలో, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎక్కువ మెజారిటి గల వంజరి సామాజిక వర్గ ప్రజల సంక్షేమానికి చేయూత నివ్వాలని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యాక్షులు మాస్టర్ శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర, జిల్లా వంజరి సంఘం



ప్రతినిధులు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్‌ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వంజరి సంఘం నాయకులు మాస్టర్ శ్రీనివాస్ వంజరి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో వందల సంవత్సరాల నుండి వంజరులు అరకొర జీవనం సాగిస్తున్నారని పట్టణం లోని వివిధ వార్డుల్లో మూడు వేర్వేరు వంజరి కమ్యూనిటీ సంఘాలు ఉండగా పట్టణంలో వంజరులు మెజారిటీగా ఉన్నారని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ వంజర్లలో వ్యవసాయం మూలాధారంగా కొందరు ఉంటే ఎక్కువగా గుమస్తాలుగా, కూలీలుగా ఉన్నారని అన్నారు. వ్యక్తిగతంగా తనకు బాల్యం నుండి తన సమ కాలికులు వంజర్లలో అనేకమంది పెద్ద మనుషులు, నాయకులు ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారు. వంజరి కుల సంక్షే మానికి తనవంతు కృషి ఎప్పటికి ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యాక్షులు మాస్టర్ శ్రీనివాస్, వెంట నిజామాబాద్‌కు చెందిన డా. ఆకుల విశాల్, డా. కృష్ణమూర్తి, జగదీశ్వ ర్‌రావు, సంఘ సేవకులు మంచాల కృష్ణ, రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్‌రావు వంజరి, రాష్ట్ర వంజరి సంఘం డైరెక్టర్, జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు బొమ్మెల శంకర్‌వంజరి, రాష్ట్ర సంఘం డైరెక్టర్ ముస్కరి తుకారాం, కృష్ణానగర్ వంజరి సంఘం అధ్యక్షులు పోతునుక మహేష్, గంజ్ వంజరి సంఘం కోశాధికారి కొండేరు రాము, 45వ వార్డు కౌన్సిలర్ బొడ్ల జగదీశ్వర్(రాజు), పట్టణ బిఆర్‌ఎస్ నాయకులు దాసరి ప్రవీణ్‌కుమార్, సహా వంజరి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## లైలా మలకమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిహారిక కోడలు

### అశ్విక (హిజ్రా) జల్సా మహోత్సవం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బిబిరాజుపల్లి గ్రామ శివారు ప్రాంతం లోని వెన్నెల గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో గౌతమి నాయ కమ్మ ఆశీర్వాదంతో లైలా మలకమ్మ ఆధ్వ ర్యంలో నిహారిక కోడలు అశ్విక (హిజ్రా) జల్సా మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా లైలా మలకమ్మ మాట్లాడుతూ నిహారిక కోడలు అశ్విక జల్సా మహోత్సవం నా ఆధ్వర్యంలో ఘనంగా హిజ్రాలా నృత్యాలతో జరగడం సంతోషంగా ఉందని అన్నారు. సమాజంలో హిజ్రాలను చిన్నచూపు చూడడం చాలా భాదాకరంగా ఉంటుందన్నారు. హిజ్రాలు కూడా మనుషులమే అనే విషయం గుర్తించే విధంగా ప్రజలు, ప్రభుత్వాలు ముందుకు వచ్చి మమ్మల్ని గుర్తించి, ప్రభుత్వాలు మాకు ప్రత్యేక స్కీములు పెట్టి రాయితీలు ఇవ్వాలన్నారు. తరువాత నిహారిక మాట్లాడుతూ హిజ్రాలకు కూడా మనస్సుంటుందని మేము కూడా సమాజంలో తలెత్తుకొని బ్రతకాలని వుంటుందని అయినప్పటికీ మా పరిస్థితులు మమ్మల్ని ఈ విధంగా మారుస్తాయి కాబట్టి సమాజంలో ప్రతి ఒక్కరు మా పరిస్థితి అర్థం చేసుకొని వేలెత్తి చూపద్దని అర్థం చేసుకోవాలని అన్నారు. మా కోడలు అశ్విక జల్సా మహోత్సవానికి రాష్ట్ర నలుమూలల నుండి వచ్చి అశ్వికను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి, సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లైలా మలకమ్మ, దేవి నాయకమ్మ, నిహారిక, హిజ్రాలు, వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్దాశ్రమంలో నిత్యావసర వస్తువులు,పండ్లు పంపిణీ

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండలంలోని కొండాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కోలాపురం రమేష్ కుమారుడు కోలాపూర్ దేవిడ్ పుట్టిన రోజు సందర్భంగా



మంగళవారం రోజున కరీంనగర్ లోని భవిత ఫౌండేషన్, వృద్ధాశ్రమంలోని 32 మంది వృద్ధు లకు నిత్యావసర వస్తువులను, పండ్లు, స్వీట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోలాపురం ఏసుదాసు, దొంతరవేని సుజాత, గుండు శ్యామల తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ, అనుబంధ కమిటీల ఎన్నిక

జమ్మికుంట, ప్రభాత వార్త:



మండలంలోని మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండి కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా గంగారపు ప్రదీప్, రైతు కమిటి అధ్యక్షునిగా కస్తూరి రాములు, బిసి సెల్ అధ్యక్షుడిగా మాచర్ల సదానందం, ఎస్‌సి సెల్ అధ్యక్షుడిగా అంబాల పైడయ్య, మహిళా కమిటి అధ్యక్షురాలిగా మహమ్మద్ హసీనా అబ్బాస్, యూత్ అధ్యక్షుడిగా కస్తూరి శ్రీనాథ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా పంజాల ప్రవీణ్, సోషల్ మీడియా అధ్యక్షునిగా మహమ్మద్ రహమాన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మహమ్మద్ సందాన్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూగల పరశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేరేళ్ళ శ్రీనివాస్ గౌడ్, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి మండల కమిటికి పంపించారు.

## ఎమ్మెల్యే సహకారంతో పట్టణాభివృద్ధి

### -మున్సిపల్ చైర్‌పర్సన్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని 21 వార్డులో రూ.30లక్షల నిధులతో నూతన సిసి రోడ్ల నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈమేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, వార్డు కౌన్సిలర్ భీమనాతి భవాని సత్యనారాయణ, కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, ఏఈ అరుణ్‌కుమార్, శానిటరి ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, జక్కం రాజేష్, జక్కం బాబు, శేఖర్, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఒఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు అందజేత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

వేసవి కాలం దృష్టా్య మండలంలోని వేములకుర్తి గ్రామంలో 250 మంది ఉపాధి హామీ కూలీలకు ఒఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను ఆర్ఎంపి, పిఎంపి ఉమ్మడి జిల్లా కరీంనగర్ ప్రధాన కార్యదర్శి పెంట లింబాద్రి ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెంట లింబాద్రి మాట్లాడుతూ వేసవి కాలంలో కూలీలు తమ పనితో పాటు ఆరోగ్యం మీద శ్రద్ద తీసుకోవాలని ఎప్పటికప్పుడూ నీరు తీసుకోవాలని, నీరసంగా ఉన్నప్పుడు ఒఆర్ఎస్‌ను త్రాగాలని సూచించారు. అలాగే వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హమాఈ మెటీలు, ఫిల్డ్ అసిస్టెంట్‌లు అబ్బ ఆశోక్, అబ్బ రాజేష్, సతీష్, తలారి రాజేంధర్, భూపెల్లి రాజేష్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జమ్మికుంట మండలం లోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా పర్యవేక్షణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆగర్యో ఉప కేంద్రాలలో వైద్య సిబ్బంది జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... భారతదేశంలో మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. ఏడిస్ దోమ కాటు వల్ల డెంగ్యూ వస్తుందని, జ్వరాలు ఎక్కువగా దోమల వల్ల వస్తాయని తెలిపారు.





కాబట్టి ముందు వాటిని తరిమేయాలని అన్నారు. ఇంట్లోకి రాకుండా దోమ తెరలు వాడాలని, చిన్న చిన్న జాగ్రత్తలతో డెంగీ, మలేరియా, చికెన్ గున్యా లాంటి జ్వరాలు రాకుండా ఉండాలంటే తొలుత దోమలను పూర్తిగా నియంత్రించాలని అన్నారు. దోమలను పారదోలే మందులను ఉపయోగించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని, పూలకుండీలు, డ్రమ్ములు, డబ్బాల్లో నీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలని ఇలా చేస్తే దోమలు రాకుండా ఉంటాయని అన్నారు. నీటిని కాచి చల్లార్చి పెట్టుకోని వెంటనే వాటిని తాగాలని అన్నారు. ఈ అవగాహన ర్యాలీలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, అరుణ, స్వరూప, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం

మల్యాల, ప్రభాత వార్త:



పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అండగా ప్రభుత్వం నిలుస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. మంగళవారం ఆయన మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో 52 మంది లబ్ధిదారులకు 52 లక్షల 6వేల 32 రూపాయలు విలువ చేసే కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... దేశంలోనే ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి బిడ్డలకు పెళ్ళిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టినట్లు రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్‌పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, మార్కెట్ కమిటి చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, తహశీల్దార్ సుజాత, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఆజారుద్దీన్, నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :





జాతీయ డెంగ్యూ దినోత్సవంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి బి.శ్రీజ ఆధ్వ ర్యంలో మంగళ వారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భాగస్వామ్య పద్దతులను ఉపయోగించడం ద్వారా డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దం అని నినాదించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి వ్యాధికారిక ఎడిస్ ఈజిప్టి(టైగర్ మస్కిటో) అనే దోమ ఆరోగ్య వంతులను కుట్టినప్పుడు డెంగ్యూ వ్యాధి వస్తుందని ఈ దోమ పగటి పూట కుట్టునని తెలిపారు. ఈ వ్యాధి సోకితే తీవ్రమైన జ్వరం, వీపరితమైన తలనొప్పి, కీళ్ళు, కండరాల నొప్పులు, కన్ను గుడ్డు వెనుక భాగంలో నొప్పి, ఎముకలు విరిగినంత నొప్పి, ఆకలి తగ్గిపోవడం, శరీరంపై దద్దుర్లు వస్తాయని తెలిపారు. ఈ వ్యాధి రాకుండా దోమల నివారణ కొరకు వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించి డెంగ్యూని తరిమి కొడదామని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బాలే శివాజి, మండల తహసీల్దార్ మహేశ్వర్, ఎంపిడిఒ ప్రభు, ప్రజాప్రతినిధులు నేమూరి సత్యనారాయణ, రెబ్బటి రాజేంధర్,సిహెచ్ విజయభాస్కర్, ఎంపిఒ కృపాకర్, హెచ్ఈ కృపాకర్, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఘనంగా రావుల రమేష్ జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నుస్తులాపూర్ సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ వారి నివాసంలో కలిసి కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం జగదీష్, అక్కపల్లి కొమురయ్య, బూడిద కిషోర్, కొలిపాక కొమురయ్య, బూడిద కిషోర్, కొలిపాక కిరణ్, బీనపల్లి శ్రీనివాస్, పారునంది సంపత్ పాల్గొన్నారు.

## విచారణ జరపకుండా ఎస్సై అనిల్‌ను సస్పెండ్ చేయడం అన్యాయం

### -విహెచ్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రొ.తుకారాం

### -నేడు మెట్‌పల్లి బంద్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఇటీవల జగిత్యాల బస్సులో జరిగిన చిన్న సంఘనను మైనార్టీ నాయకులు పెద్దఆ చేసి చూపించగా బిసి వర్గానికి చెందిన ఎస్సై అనిల్‌ను విచారణ జరపకుండా ప్రభుత్వం సస్పెండ్ చేయడం అన్యాయం అని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రొ.తుకారాం తెలిపారు. మంగళవారం పట్టణంలోని వాసవిగార్డెన్స్‌లో నిర్వహించిన విహెచ్‌పి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా మైనార్టీ నాయకులు, ఎంఐఎం ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వం పోలీస్ ఆధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి అన్యాయంగా ఎస్సై అనిల్‌కుమార్ యాదవ్‌ని సస్పెండ్ చేశారాని దీనిని ఏక కంఠంతో హిందువులందరం ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎస్సై అనిల్‌కుమార్‌పై సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేసి విధుల్లోకి తీసుకోని ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నేడు మెట్‌పల్లి పట్టణం బంద్‌కు విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ పిలుపునిచ్చినట్లు తెలిపారు.ఎస్సై అనిల్‌కుమార్‌పై సస్పెన్షన్ ను ఎత్తివేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేసామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు రవి యాదవ్, ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్, బిజెపి రాష్ట్ర నాయకులు సురభి నవీన్ కుమార్, రాజశేఖర్, బెజ్జారపు మురళి, చెట్లపల్లి సుఖేంధర్‌గౌడ్, బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, గుంటుక సదాశివ, ఇల్లెందుల శ్రీనివాస్, గుంటుక సదాశివ, యాదగిరి బాబు, ముక్క నవీన్, తుకారాం, విజయ్, శివ, వెంకటేశ్వర్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

# యువత మేధో సామర్థ్యాన్ని ప్రోత్సహించేందుకు క్విజ్ పోటీలు

**- జిల్లాలోని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల బ్యూరో, మే 16, (ప్రభాతవార్త) :



యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువ శక్తిని మేల్కొపే దిశగా వారి మేధో సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించేందుకు రాజీవ్ గాంధీ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ తెలిపారు. యువత తమ జనరల్ నాలెడ్జ్‌ను మెరుగుపరుచుకోవడం, తమ పరిధి దాటి విభిన్నంగా ఆలోచించే వీలు కల్పించడం కోసమే ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారతీయ చరిత్ర, తెలంగాణ చరిత్ర, తెలంగాణ ఉద్యమం లాంటి వర్తమాన అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవగాహన కల్పించడం, కుటుంబం, స్నేహితులతో యువత నిర్మాణాత్మక చర్చలను చేపట్టేలా చేయడం కోసమేనన్నారు. ఈ క్విజ్ పోటీలకు జూన్ 1 రిజిస్ట్రేషన్‌కు చివరి గడువని, జూన్ రెండున పరీక్ష జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం 7661899899 అనే నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వలన్నారు. పరీక్ష కాల వ్యవధి 60 నిమిషాలు ఉంటుందని, 60 ప్రశ్నలకు మల్టిపుల్ చాయిస్ ఉంటుం దన్నారు. ఎలాంటి సందేహాలున్న 8142903456 అనే నంబర్‌కు కాల్ చేయలన్నారు. ఈ పోటీల్లో జనరల్ నాలెడ్జ్, కరంట్ అఫైర్స్, తెలంగాణ చరిత్ర, ఉద్యమం, దేశ అభివృద్ధి, ప్రణాళికలు, విధానాలపై పరీక్ష ఉంటుందన్నారు. ఈ క్విజ్‌లో పాల్గొనే యువతి, యువకులు 7661899899 అనే నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వగానే ఒక ఎస్ఎంఎస్ ద్వారా వెబ్ లింక్ పంపుతారని, ఆ లింక్‌న ఓపెన్ చేసి పేరు. మొబైల్ నంబర్, ఐడిని పొందుపరిచిన తరువాత ఓటిపి పంపిస్తారని, ఆ తరువాత అప్లికేషన్ సబ్మిట్ చేయగానే పూర్తవుతుందన్నారు. జూన్ రెండున అభ్యర్థులు తమ ఫోన్ నంబర్, హాల్‌టికెట్ నంబర్‌తో లాగిన్ అయ్యి పరీక్ష రాయవచ్చని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ క్విజ్ పోటీల్లో బహుమతులు ప్రతి నియోజకవర్గానికి మొదటి బహుమతి ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్ ప్రోత్సహంగా పది హండ్ స్మార్ట్ వాచ్‌లు, పది ఇయర్ ప్యాడ్‌లు, పది హార్డ్‌వేర్స్ ఆసెంబ్లీ నియోజకవర్గానికి టాపర్‌గా నిలిచిన యువతికి ఎలక్ట్రికల్ స్కూటీ అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జిమ్ స్థలం కోసం ఉపాధ్యాయుని ఇంటి ప్రహరీ కూల్చివేత

**- ప్రైవేటు స్థలంలో కందకం...**

**- అడ్డుకున్న భూయజమానిపై పోలీసులకు ఫిర్యాదు**

**- మున్సిపల్ కమిషనర్‌పై సర్వత్రా విమర్శలు**

సిరిసిల్ల అర్బన్, (ప్రభాతవార్త) :



మున్సిపల్ నిధుల నుండి వార్డులలో నిర్మించే ఓపెన్ జిమ్ స్థలం కోసం ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి ప్రహరీగోడ కూల్చిన సంఘటన చంద్రంపేట 12వ వార్డులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మున్సిపల్ వార్డులలో ఓపెన్ జిమ్‌లు నిర్మిస్తున్న సంగతి విధితమే. మూడు సంవత్సరాల క్రితమే నిర్మించాల్సిన ఓపెన్ జిమ్ ఇప్పటివరకు నిర్మించకపోవడంతో సర్వత్రా విమర్శలు రావడంతో మంగళవారం రోజు మున్సిపల్ కమిషనర్ తన సిబ్బందితో ఓపెన్ జిమ్ స్థలం కోసం 12వ వార్డులో సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీలో గతంలో బంజరు దొడ్డి ఉన్న స్థలం వద్ద పరిశీలించడానికి వెళ్లినట్లు సమాచారం. అయితే భూ యజమాని అయిన బత్తిని అశోక్ ఇక్కడ బంజరు దొడ్డికి సంబంధించిన ఎలాంటి స్థలం లేదని ఇది తమ స్వంత స్థలమే అని ఇక్కడ ఎలాంటి ఓపెన్ జిమ్ నిర్మించడానికి వీలులేదని మున్సిపల్ కమిషనర్, సిబ్బందితో దురుసుగా ప్రవర్తించినట్లు తెలిపారు. అనంతరం 2 గంటల సమయంలో కమిషనర్ 20 మంది మున్సిపల్ సిబ్బందితో పాటు జేసీబీతో వచ్చి ప్రభుత్వ ఉపాధ్యాయుని ప్రహరీగోడ పర్మిషన్ కంటే ఎక్కువ నిర్మించారని కూల్చివేశారు. అయితే ఈ బిల్డింగ్ గ్రామపంచాయతీ ఉన్నప్పుడు పర్మిషన్ తీసుకుని నిర్మించిందే కావడం గమనార్హం. బంజరుదొడ్డి స్థలంకు సంబంధించి 60 గజాల స్థలాన్ని గ్రామపంచాయతీకి రాసి ఇచ్చారని మున్సిపల్ సిబ్బంది తెలుపుతున్నారు. ఇక్కడే కట్టుకున్న బిల్డింగ్ ప్రహరీగోడ నిర్మాణం కూడా గ్రామపంచాయతీ పర్మిషన్‌తోనే నిర్మించుకున్నారు. అలాంటప్పుడు సాదా కాగితానికి ఉన్న విలువ గ్రామపంచాయతీ పర్మిషన్‌తో నిర్మించుకున్న ఇంటికి లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అలాగే ప్రక్కనే ఉన్న సర్వే నెంబర్ 1402లోని మరో ప్రైవేటు ప్లాట్‌లో ఓపెన్ జిమ్ కోసం కందకం తీశారు. ప్రహరీగోడ కూల్చివేయడానికి బిల్డింగ్ యజమానికి ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే బంజరు దొడ్డి స్థలం ఎక్కడ ఉన్నది అని నిర్ధారణ చేయకుండానే సిబ్బందితో హుటాహుటిన వచ్చి ప్రహరీ కూల్చివేయడంపై మున్సిపల్ కమిషనర్‌పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే విషయంపై మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసరు అన్సారీ మాట్లాడుతూ స్థల పరిశీలనకు వెళ్లిన తమపై, సిబ్బందిపై భూయజమానులు అశోక్, సత్తయ్యలు దురుసుగా ప్రవర్తించి బూతులు తిట్టడం వల్లనే పోలీసులకు ఫిర్యాదు చేశామని, బిల్డింగ్ అనుమతులు కంటే రెండు ఫీట్లు ఎక్కువ కట్టుకున్నట్లు భవన యజమాని అంగీకరించాడని తెలిపారు. అయితే భవన యజమాని రెండు ఫీట్లు ఎక్కువ నిర్మించుకున్నట్లు ఎవరూ ఫిర్యాదు చేయకపోయినా కూల్చివేయడం కోసమెరుపు.



**గ్రామపంచాయతీ ఉన్నప్పుడే స్థలం కొన్న**

**- అబ్బగోని లచ్చయ్య, స్థలం యజమాని**



నేను 2014లోనే మూడు గుంటల స్థలం 1402 సర్వే నెంబర్‌లో కొనుగోలు చేశాను. నాకు అమ్మింది బత్తిని అశోక్. ఇప్పుడు మున్సిపల్ వారు వచ్చి ఇది బంజరుదొడ్డి స్థలం అంటూ నా ప్లాట్‌లో కందకం తీశారు. నా పక్కనే ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుని ప్రహరీ గోడ కూల్చివేశారు. మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. మున్సిపల్ కమిషనర్ తీరు సరైంది కాదు.

# సీఎం క్రీడా పోటీలకు స్పందన కరువు

**- ప్రచారం లేకపోవడమా...?**

**- బడ్జెట్ లేకపోవడమా..?**

చందుర్తి, (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడా పోటీలకు చందుర్తి మండలంలో ఆశించిన స్పందన రాలేదు. దీంతో అధికారులు మంగళవారం తూతూ మంత్రంగా క్రీడా పోటీలను నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలను నిర్వహించగా జడ్పిటిసి నాగం కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలకు పెద్దగా జట్లు రాకపోవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఆటలు పాడారు. కేవలం 4 జట్లు మాత్రమే పోటీలో పాల్గొన్నాయి. దీంతో క్రీడలను నామమాత్రంగా ముగించారు. సీఎం క్రీడా పోటీలకు కేవలం 15 వేల రూపాయలను మాత్రమే కేటాయించడంతో ఈ బడ్జెట్ ఎటు సరిపోకపోవడంతో నామ మాత్రంగా క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడా పోటలకు సమాచారం అన్ని గ్రామాలకు సకాలంలో చేరలేకపోయింది. క్రీడా పోటీలలో ప్రారంభించిన జడ్పిటిసి నాగం కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడలకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహన్ని ఇవ్వాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, తహసీల్దార్ మజీద్, ఎంపిడివో రవీందర్, ఎంపిటిసి మ్యాకల గణేష్, కోఆప్షన్ బత్తుల కమలాకర్, నాయకులు బైరగోని రమేష్, ఉపాధిహామీ ఏపీవో రాజయ్య తదితరులు పాల్గొన్నారు.








## 'వార్త' కథనానికి స్పందన...

**- రైతు రాజయ్యకు విద్యుత్ కనెక్షన్....**

చందుర్తి, (ప్రభాతవార్త) :



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో గత 20 రోజుల క్రితం వడగళ్ళ వాన, గాలి దుమారానికి గాలిపెల్లి రాజయ్య అనే రైతు పొలంలో విద్యుత్ స్తంభం విరిగగా సెస్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ రైతు రాజయ్య ఆవేదన వ్యక్తం చేయగా ఈ నెల 12వ తేదీన వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషనల్‌లో 'విరిగిన విద్యుత్ స్తంభం..స్పందించని సెస్' అనే వారనత కథనం ప్రచురణ కాగా స్పందించిన చందుర్తి సెస్ సిబ్బంది సోమవారం రాజయ్య వ్యవసాయ క్షేత్రంలో నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి కనెక్షన్ ఇచ్చారు. వార్త కథనంతో స్పందించిన సెస్ సిబ్బంది విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో రైతు రాజయ్య వార్త పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయిల్ ఫామ్‌తో అధిక లాభాలు

**- జడ్పిటిసి కుమార్**

చందుర్తి, (ప్రభాతవార్త) :



ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు వసానతయని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటీసీ నాగం కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఆయిల్ ఫామ్‌పై దృష్టి సారించి అధిక లాభాలు పొందాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆయిల్ ఫామ్‌తోనే సాధ్యమన్నారు. ఆయిల్ ఫామ్ క్లస్టర్ అధికారి శేఖర్ ఆయిల్ ఫామ్ సబ్సీడీని రైతులకు వివరించారు. ఎస్సీ ఎస్టీలకు 100 శాతం సబ్సీడీ, బీసీలకు 90 శాతం, ఓసీలకు 80 శాతం సబ్సీడీపై యూనిట్లు అందజేస్తామన్నారు. ఎకరానికి 50 మొక్కలు అవసరం ఉంటాయని సబ్సీడీ పోను రైతులు వెయ్యి రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. వ్యవసాయ అధికారి ప్రణీత ఆయిల్ ఫామ్ యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేషన, రైతుబంధు కోఆర్డినేటర్ దారం బాల్‌రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శిరీష, దీపిక, శ్వేత, సింగిల్విండో డైరెక్టర్ నాగం శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను సన్మానించారు.

## కొనసాగుతున్న వివోఏల సమ్మె

చందుర్తి, (ప్రభాతవార్త) :



తమ వేతనాలు పెంచాలని కోరుతూ వీవోఏలు గత 11 రోజుల నుండి నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. మంగళవారం ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3900 వేతనంతో పూట గడవడం కష్టంగా మారిందని తమ వేతనాలను 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదబీమా ఐదు లక్షలు కేటాయించాలని, ఆరోగ్య బీమా చేపట్టాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు స్వరూప, ప్రధాన కార్యదర్శి వినోద సంఘం సభ్యురాలు మమత, పద్మ, రజిత, అజిత, గంగ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం

- క్షేత్ర పరిశీలనలో అనుమానం వచ్చిన
- విత్తనాల శాంపిల్స్‌ను వెంటనే పరీక్షించాలి
- నకిలీ విత్తనాల నియంత్రణకు సరిహద్దు ప్రాంతాలలో చెక్‌పోస్ట్‌ల ద్వారా పర్యవేక్షణ చేయాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపి అరికట్టాలని,దీని ద్వారా రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.మంగళవారం హైదరాబాద్‌లోని డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి,డిజిపి అంజనీ కుమార్,రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు,పోలీస్ శాఖ ఉన్నత అధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై వ్యవసాయ అధికారులు,టాస్క్ ఫోర్స్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు,కోట్లాది మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని,గడిచిన 9 ఏళ్లలో వ్యవసాయ రంగానికి దాదాపు 4.5 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందని,దేశంలో మన కంటే రెండు,మూడు రేట్లు పెద్ద రాష్ట్రాల్లో సైతం ఇంత భారీగా ఖర్చు చేయలేదని అన్నారు.తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని నాణ్యమైన ఎరువులు,విత్తనాలు సమయానికి అందించడంతో పాటు పంట దిగుబడి అధికంగా జరుగుతుందని తెలిపారు.వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు,ఎరువులను స్టాక్ ఉంచుకోవాలని,ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ప్రస్తుత కాలంలో నకిలీ విత్తనాలు మార్కెట్‌లో దాదాపు మాయమయ్యాయి అని,అక్కడక్కడ ఉన్న కొన్ని నకిలీలను పూర్తిగా అరికట్టాలని, అమాయకులకు ఇబ్బంది కలిగించరాదని,క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించి పక్క రాష్ట్రాల నుండి వచ్చే నకిలీ విత్తనాలు, ఎరువులపై దృష్టి పెట్టి పకడ్బందీగా నియంత్రించాలని అన్నారు.దేశంలో ఉన్న విత్తన అవసరాలలో దాదాపు 60శాతం మేర తెలంగాణ నుంచి సరఫరా చేస్తున్నామని,దేశానికి విత్తన బాండాగారంగా తెలంగాణ ఆవిర్భవించిందని మంత్రి తెలిపారు.నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి నిఘా పెంచాలని మంత్రి తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,ఎస్పీ భాస్కర్,జిల్లా అధికారులు,మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి మంగళవారం పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలన్ని పోటెత్తాయి. ఆలయంలో నాలుగు రోజుల పాటు పెద్ద హనుమాన్ జయంతి ఘనంగా జరిగినప్పటికి, మంగళవారం రోజు కూడా శ్రీ స్వామివారి దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి సుమారు 50వేల వరకు భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు కొండపైకి చేరడంతో ఆలయ పరిసరాలన్ని రద్దీగా మారాయి. వేసవి సెలవులు కావడం వల్ల, జయంతి ముగిసిన నేపథ్యంలో అనేక మంది విద్యార్థులు తమ తల్లిదండ్రులు కలిసి కొండపైకి వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ స్వామివారి దర్శించుకునేందుకు క్యూలైన్‌లో బారులు తీరారు. ఒకేసారి భక్తుల రద్ధీ పెరగడంతో ఆలయ పరిసరాలన్ని రద్ధీగా మారి వాహనాల పార్కింగ్ కు భక్తులు అవస్థలు పడ్డారు.

# ఓదెల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో ఓదెల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో నేషనల్ లెవెల్ లో బంగారు పథకాలు సాధించిన సందర్భంగా మంగళవారం పెద్దపల్లి కలెక్టర్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, డీఈవో మాధవి లు విద్యార్థులు రానున్న రోజుల్లో మరిన్ని పథకాలతో పాటు చదువుతో తమ ప్రతిభను చాటాలని ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ కె. మొండయ్య, మాస్టర్ కలువల రమేష్, ఉపాధ్యాయులు ఎం. లక్ష్మినారాయణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణ లోపం.. చిన్నారులకు శాపం

- నిజామాబాద్‌లో తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రం
- మరో కేంద్రంలో చిన్నారులు లేని వైనం
- తనిఖీలు చేయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్
- ఇష్టారాజ్యంగా కేంద్రాల నిర్వహణ

**కోనరావుపేట,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో చిన్నారులకు శాపంగా పరిణమించింది. నిత్యం కేంద్రాలను పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్ నిర్లక్ష్యం చేయడంతో ఇష్టారాజ్యంగా కేంద్రాల నిర్వహణ సాగుతోంది. వేసవి కాలం కావడంతో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30ల వరకు ఉండాల్సిన కేంద్రాలు కేవలం 11 గంటలకే మూసి వేస్తున్నారు. కాగా ఇదంతా సూపర్‌వైజర్‌కు తెలిసిన కేంద్రాల వైపు కన్నెత్తిచూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వేములవాడ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో కోనరావుపేట మండలంలో రెండు సెక్టర్‌లు ఉన్నాయి. అందులో కోనరావుపేట,ధర్మారం సెక్టర్‌లు ఉండగా, మొత్తం 42 కేంద్రాలు ఉన్నాయి. అందులో ధర్మారం సెక్టర్‌లో కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేవనే ఆరోపణలు ఉన్నప్పటికి పట్టించుకునేవారే కరువయ్యారు.అందులో భాగంగా మంగళవారం నిజామాబాద్ గ్రామంలో ఉన్న మూడు అంగన్‌వాడీ కేంద్రాలను 'వార్త' విజిట్ చేయగా పలు విషయాలు బయటపడ్డాయి. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం 137 పక్కా భవనం ఉండగా, శిథిలావస్థకు చేరుకుందనీ, అద్దెభవనంలోకి మార్చారు. కానీ అద్దె భవనంలో ఉన్న కేంద్రానికి బోర్డు ఏర్పాటు కూడా చేయకపోవడంతో పాటు తాళం వేసి ఉంచారు. మరో అంగన్‌వాడీ కేంద్రం 139లో ఒక్క చిన్నారి కూడా రాలేదు. ఎందుకంటే ఎండలు తీవ్రంగా ఉన్నాయని, చిన్నారులను పంపించడం లేదని ఆయా తెలిపింది.మరో కేంద్రానికి వెళ్లగా అందులో 18 మంది చిన్నారులు ఉండగా, కేవలం ఇద్దరు చిన్నారులు మాత్రమే కేంద్రానికి వచ్చారు. అదేవిధంగా బాలింతలకు, గర్భిణీలకు అందించాల్సిన పౌష్టికాహారం పంపిణీ ఎలా సాగుతుందో తెలియని పరిస్థితి. ఎందుకంటే కేంద్రాల్లో గుడ్ల సైజ్ మరింతా చిన్నగా ఉన్నప్పటికి, వాటిని మార్చివేసి, పెద్ద సైజ్ గుడ్లను తీసుకవచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన సూపర్‌వైజర్ కేంద్రాన్ని విజిట్ చేయకపోవడమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. అందుకే చిన్నారులను కేంద్రానికి పంపడంలో విముఖత చూపుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా కేంద్రాలలో విధులు నిర్వహించాల్సిన టీచర్‌లు స్థానికంగా ఉండకుండా పట్టణాల నుంచి నిత్యం రాకపోకలు సాగించడం కూడా కేంద్రాల నిర్వహణ లోపంగా కనిపిస్తుంది. సూపర్‌వైజర్ సైతం సెక్టార్ పరిధిలో ఉండకపోవడం కూడా టీచర్‌లకు కలిసి వచ్చే అంశంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ధర్మారం సెక్టార్‌లో కేంద్రాల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా, సూపర్‌వైజర్ స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకుంటేనా కేంద్రాలు నిబంధనల ప్రకారం కొనసాగుతాయని ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కనకవ్వను వివరణ కొరగా నిజామాబాద్‌లో తాళం వేసి ఉన్న కేంద్రంలో మరమ్మతులు జరుగుతున్న సందర్భంగా ఈ రోజు తీయలేదన్నారు. దాని పై పూర్తి విచారణ చేపడతామన్నారు. అదేవిధంగా మరో కేంద్రంలో చిన్నారులు రాకపోవడం పై ఎండ తీవ్రత ఉండడం వల్లనే తల్లిదండ్రులు పంపడం లేదన్నారు. తాను పర్యవేక్షణ చేస్తున్నప్పటికి, అక్కడక్కడ చిన్న పోరపాటులు చోటు చేసుకుంటున్నాయి. వాటిని కాకుండా చర్యలు తీసుకుంటాం. కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేకుంటే చర్యలు శాఖ పరంగా చర్యలు తీసుకుంటాం.






# కళాకారులను ప్రోత్సహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా

**ముత్తారం, ప్రభాతవార్త:** అంతరించిపోతున్న కళలను కాపాడుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహిస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి అన్నారు. ముత్తారం మండలం సీతంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న చిరుతల రామాయణంలో భాగంగా పట్టాభిషేక మహోత్సం సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు మంగళవారం ఆయన పాల్గొని కళాప్రదర్శనను తిలకించారు. అనంతరం విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తరువాత రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో పాత రోజులను గుర్తు చేస్తూ వెనుకబడిన సాంస్కృతిక, జానపద కళాకారులకు ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నారని అన్నారు. పేద ప్రజల బాగు కోసం దశాబ్దాల పాటు మన తెలంగాణ ప్రభుత్వమే ఉండాలని, శ్రీ రామ చంద్రుని అనుగ్రహంతో, ప్రజలందరి దీవెనలతో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని ఆకాంక్షించారు. రామ చంద్రుని అనుగ్రహంతో మంథని నియోజక వర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో, పాడి పంటలతో, సుఖ సంతోషాల నడుమ ఉండాలని వేడుకున్నారు.



# లింగనిర్ధారణ, అబార్షన్ల సంఘటనలపై... ఇంటలిజెన్స్.. స్పెషల్‌బ్రాంచ్ అధికారుల ఆరా

**- డిజి హైద్రాబాద్‌కు నివేదిక అప్పగింత...?**

**జమ్మికుంట, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలో విజయసాయి ఆసుపత్రిలో లింగనిర్ధారణ పరీక్షలు, ఆబార్షన్ల సంఘటనపై జిల్లా వైద్యాధికారిని లలితాదేవి, తహసిల్దార్ రాజేశ్వరి, సిఐ ఎ రమేష్‌లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కేసు నమోదు చేసి ప్రభుత్వ వైద్యులపై సస్పెండ్ చేసిన సంఘటనపై మంగళవారం పత్రికలలో, టివీలలో రావడంతో సభ్యసమాజం ఒక్కసారిగా అవాక్కయింది. ఈ సంఘటనపై జిల్లా ఇంటలిజెన్సి అధికారులు, స్పెషల్ బ్రాంచ్(ఎస్‌బి) అధికారులు వేరు వేరుగా జమ్మికుంట పట్టణంలోని విజయసాయి ఆసుపత్రిలో జరిగిన సంఘటనలపై సప్తగిరి హాస్పిటల్, మమత హాస్పిటల్, ఇతర మరికొన్ని ఆసుపత్రులపై అధికారులు లోతుగా ఆరాతీసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. విజయసాయి ఆసుపత్రి యాజమాన్యం 26లక్షల రూపాయల విలువ చేసే అల్ట్రా సోనోగ్రాఫి సిస్టాన్ని వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు, జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో అనుమతులు లేనిదే కొనుగోలు చేయరాదని, జిల్లా వైద్యాధికారిని విజిలెన్స్ అధికారులకు వెల్లడించినట్లు తెలిసింది. ప్రీ కాన్సెప్షన్, ప్రీ నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్ 1994 చట్టం ప్రకారంగా లింగానిర్ధారణ పరీక్షలు పూర్తిగా చట్టవ్యతిరేకమని, ఇంటలిజెన్స్ అధికారులు విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా వివాహమైన స్త్రీలకు.. వివాహం కాని మహిళలకు పెద్ద ఎత్తున డబ్బు ఆశించి జమ్మికుంటలో ఆబార్షన్లు చేసినట్లు ఇంటలిజెన్స్ వర్గాలకు తెలియవచ్చింది. జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్ హోంలకు పిఆర్‌ఓలను ఏర్పాటు చేసుకుని వైద్య వ్యాపారం నిర్వహిస్తున్నట్లు స్పెషల్ బ్రాంచి పోలీసు అధికారుల విచారణలో తెలిసింది. పిఆర్‌వోలు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ జిల్లా కమాలాపూర్ ప్రాంతాల నుండి 100-150మంది ఆర్‌ఎంపి డాక్టర్లను ఏజెంట్లుగా నియమించుకుని వారికి 25శాతం కమీషన్లు చెల్లిస్తూ ఇక్కడి ఆసుపత్రులు లింగనిర్ధారణ పరీక్షలు, ఆబార్షన్లకు పాల్పడినట్లు అధికారుల నివేదికలో వెల్లడైనట్లు తెలిసింది. గ్రామాలలోని ఆర్‌ఎంపి వైద్యులు క్రిటికల్, ఫైజన్, పాముకాటు, తేలుకాటు, లింగనిర్ధారణ, ఆబార్షన్లు, సీజేరియన్లు, గర్భసంచి తొలగింపు కేసులను ఆర్‌ఎంపి వైద్యులు ఈ సంబంధిత ఆసుపత్రులకు గత 5సంవత్సరాల కాలంగా పెద్ద సంఖ్యలో పేషంట్లను తీసుకువచ్చినట్లు ఇంటలిజెన్స్ అధికారుల నివేదకలో తెలిసింది. ఇంటలిజెన్స్ అధికారులు సమగ్ర నివేదక తయారుచేసి హైద్రాబాద్ ఇంటలిజెన్స్ డిజి కార్యలయానికి నివేదకను సమర్పించి అక్కడి నుండి సిఎంవో కార్యలయం ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతున్నట్లు తెలుస్తుంది. జమ్మికుంట పట్టణంలో నిర్వహిస్తున్న పిల్లల దావాఖానలో ఎక్కువ నర్సింగ్ హోంలు ఉన్నత విద్యార్హతలు లేనటువంటి కొంతమంది పెట్టుబడిదారులు దూర ప్రాంతాల నుండి నెలకు లక్ష 50వేల రూపాయల నుండి 3లక్షల రూపాయలు చెల్లిస్తూ వైద్యులను తీసుకువచ్చి కన్సల్టేషన్ దావాఖానలను నిర్వహిస్తున్నట్లు అధికారుల విచారణలో మంగళవారం వెల్లడైంది.



75శాతానికి పైగా ప్రైవేట్ ఆసుపత్రులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ నిబంధనలకు, అగ్నిమాపక శాఖ నిబంధనలకు.. సౌండ్ పోల్యూషన్ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నాయని అధికారుల విచారణలో వెల్లడైంది. పాత అంబేద్కర్ చౌరస్తాలో నడుస్తున్న నర్సింగ్ హోంలు, ఎలాంటి అగ్నిమాపక ప్రమాదాలు జరిగిన మనుషుల ప్రాణాలు బూడిదైపోతాయని అధికారులు వాపోతున్నారు. జమ్మికుంట సంఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ చాలా సీరియస్‌గా ఉన్నట్లు తెలియవచ్చింది.

**పి.ఆర్.ఓ.ల కోవర్టుల వల్లనే... లింగనిర్ధారణ, అబార్షన్లు వెలుగులోకి**

జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో లింగనిర్ధారణ, అబార్షన్లు సంఘటన వెలుగులోకి రావడం, మానకొండూర్ మండలానికి చెందిన మహిళ సంఘటనను జిల్లా వైద్యాధికారిని లలితాదేవికి రెడ్‌హ్యాండెడ్‌గా విజయసాయి ఆసుపత్రిలో పట్టించిన కొందరి పి.ఆర్.ఓ.ల కోవర్టుల వల్లనే జిల్లా అధికారుల దృష్టికి వెళ్లినట్లు తెలిసింది. జమ్మికుంట మండలానికి చెందిన ఒక పి.ఆర్.ఓ. గత 15సంవత్సరాలుగా పలు ఆసుపత్రులలో పి.ఆర్.ఓ.గా పనిచేయగా, తాను చేసిన తప్పిదాల వల్ల ఒక ప్రైవేట్ నర్సింగ్ హోం అతనిని ఆసుపత్రి నుండి గెంటివేయడంతో కొద్దిరోజులుగా రగిలిపోయిన పి.ఆర్.ఓ. జమ్మికుంటలో జరుగుతున్న సంఘటనలు కొందరు ముఖ్య వ్యక్తుల ద్వారా సి.ఎం.ఓ. కార్యలయానికి ఫిర్యాదు రూపాకంగా పోయినట్లు తెలుస్తుంది. ఆ పి.ఆర్.ఓ.కు ఎక్కువగా ఆర్‌ఎంపి డాక్టర్లతో సత్ససంబంధాలు కలిగి ఉండడం, మరో ఇతర ఆసుపత్రి పి.ఆర్.ఓ.లతో విభేదాలు తలెత్తడంతో ప్రైవేట్ ఆసుపత్రుల బాగోతాలు వెలుగులోకి వచ్చినట్లు స్పెషల్ బ్రాంచ్ ఇంటలిజెన్స్ విచారణలో వెల్లడైనట్లు తెలుసు_ంది. ఇంత జరిగినప్పటికి జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సంఘటనలపై రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, బిజెపి శాసనసభ్యుడు, మాజీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్‌లు ప్రజల పక్షాన నిలబడి ఆసుపత్రుల ఆరాచకాలను కట్టడి చేయకపోతే ప్రజల మన్నలను కోల్పోతారని జమ్మికుంట పట్టణ, మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తల్లిని హత్య చేసిన కేసులో తనయుడికి జీవిత ఖైదు

**సిరిసిల్ల బ్యూరో, మే 16, ప్రభాతవార్త:** తల్లి హత్య కేసులో తనయుడికి జీవిత ఖైదు విధిస్తూ సిరిసిల్ల పస్ట్ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎన్ ప్రేమలత మంగళవారం తీర్పును వెలువరించారు. తల్లి పేరు మీద ఉన్న డబ్బులను తీసుకోవాలన్న ఉద్దేశ్యంతో తల్లిని రోకలి కర్రతో కొట్టి చంపేసిన కేసులో నిందితుడు యర రాజయ్యకు జీవిత ఖైదు, 5 వేల రూపాయల జరిమానా విదిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..ఇల్లంతకుంట మండలంలోని అంతగిరి గ్రామానికి చెందిన యర ఎల్లవ్వపై బ్యాంకులో 44 లక్షల రూపాయలు డిపాజిట్ ఉంది. ఈ డిపాజిట్‌కు ఎల్లవ్వ కుమారుడు రాజయ్య నామినీ ఉండడంతో తల్లిని చంపి డబ్బులు కాజేయాలనే దురుద్దేశ్యంతో 24.06.2021 రోజున రాత్రి ముందస్తు పథకం ప్రకారం రోకలి కర్రతో తల్లి యర ఎల్లవ్వ తలపై బాదగానే ఆమె అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ సంఘటనపై పెద్ద కుమారుడు ముత్తయ్య ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్‌ఐ రఫిక్ ఖాన్ కేసు నమోదు చేశారు. సిరిసిల్ల రూరల్ సిఐ ఉపేందర్ దర్యాప్తు చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. ఇట్టి కేసులో పది మంది సాక్షులను సిఐ ఉపేందర్, ఎస్‌ఐ రాజేష్, కోర్టు కానిస్టేబుల్ మహేందర్ కోర్డులో ప్రవేశపెట్టగా అడిషనర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పవన్ కుమార్ వాదించారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన పస్ట్ అదనపు డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ప్రేమలత నిందితునిపై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు, ఐదు వేల జరిమానా విదిస్తూ తీర్పునిచ్చారు. హత్య చేసిన నిందితునికి శిక్ష పడేలా సాక్ష్యదారాలను ప్రవేశపెట్టిన సిఐ ఉపేందర్, ఎస్‌ఐ రాజేష్, కోర్టు కానిస్టేబుల్ మహేందర్, నవీన్, సిఎంస్ ఎస్‌ఐ శ్రీనివాస్, కానిస్టేబుల్ నరేందర్‌లను జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అభినందించారు.

## రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకే

# డ్రైవర్లకు కంటి పరీక్షలు

**- కంటి వైద్య శిబిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**వేములవాడ, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకే డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి పరీక్షల శిబిరాన్ని ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం ప్రారంభించిడ్రైవర్లకు అద్దాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాఓ రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని ప్రైవేటు ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. డ్రైవర్లకు కంటి చూపు బాగుండడం అతిముఖ్యమని, డ్రైవర్‌పై ఆధారపడి ఆ వాహనంలో అందరి ప్రాణాలు ఉంటాయన్నారు. కంటి పరీక్షల పరిశీలన అనంతరం ఏదైనా సమస్య ఉన్నట్లయితే దానిని డాక్టర్ల సూచనలు, సలహాల మేరకు వైద్యం చేయించుకోవాలని, కంటి సమస్య ఉన్నట్లయితే తప్పకుండా కంటి అద్దాలు ఉపయోగించాలన్నారు. ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో రోడ్డు భద్రత నియమాలను పాటిసూ్త వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వాములు కావాలన్నారు. ఆటోలో పరిమితి వరకే ప్రజలను ఎక్కించుకోవాలని పరిమితి మించి ఎక్కించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఆటోలో క్యూఆర్ కోడ్ స్కానర్ పెట్టడం జరిగిందన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని పట్టుబడితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు జైలుకి పంపించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహిస్తామన్నారు. వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడడం, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించడం చేయరాదన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని, ఒక ఎస్‌ఐ స్థాయి అధికారిని నియమించి గ్రామాల్లో ప్రజలకు యువతకు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నియమాల మీద అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సిఐలు వెంకటేష్, కిరణ్, వివిధ వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**- మెడికల్ హబ్‌గా జగిత్యాల**

**- రూ.10 కోట్లకు పైగా సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**

**- ఆరోగ్య శ్రీ సేవల విషయంలో చర్చకు సిద్ధం**

**- బీద బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నిరుపేదల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ అర్బన్,రూరల్ మండలాలకు చెందిన 76 మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.53.36 లక్షల విలువగల చెక్కులను,8 మంది ఆడ బిడ్డలకు కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన రూ.8 లక్షల విలువగల చెక్కులను జగిత్యాల బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మోతె రోడ్డులో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో ఇప్పటివరకు 10 వేల మందికి పైగా రూ.10 కోట్ల విలువగల సిఎం సహాయనిధి చెక్కులను అందజేశామని అన్నారు.గతంలో ఉమ్మడి రాష్ట్రంలో సిఎం సహాయనిధి ఆంధ్రకే పరిమితం అయ్యేవని,రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి నిరుపేదలకు సిఎం సహాయనిధి చెక్కుల అవకాశం కల్పించారని అన్నారు.సిఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరం అని అన్నారు.నియోజకవర్గంలో 12 వేల మంది కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకం ద్వారా లబ్ది పొందారని అన్నారు.మెడికల్



హబ్‌గా జగిత్యాల జిల్లా మారిందని అన్నారు.రూ.75 లక్షలతో కొత్త బస్టాండ్ ఆధునీకరణ,రూ.100 కోట్లతో మెడికల్ కళాశాల పనులు,రూ.4 కోట్లతో తెలంగాణ డయాగ్నోస్టిక్ ఏర్పాటు ద్వారా 56 వ్యాధులకు ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు,రూ.1.80 కోట్లతో సిటిస్కాన్ ఏర్పాటు,ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకలు ఉంటే నేడు 330 పడకలు,30 మంది వైద్యుల ఉంటే నేడు 150 మంది వైద్యులతో పాటు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు.కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 1.50 కోట్ల మందికి కంటి పరీక్షలు చేశారని ఇంత పెద్ద మొత్తంలో వైద్య పరీక్షలు ప్రపంచంలోనే తొలిసారి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జెడ్పిటిసి మహేష్,నాయకులు ఆనంద్‌రావు, సమిండ్ల శ్రీనివాస్, రవీంధర్‌రెడ్డి, గంగాధర్, సర్పంచులు, కౌన్సిలర్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బద్దిపోచమ్మకు బోనమెత్తిన భక్తులు

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయం బద్దిపోచమ్మ అమ్మవారికి మంగళవారం భక్తులు బోనమెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు నైవేద్యం వండుకొని ఆటపాటలతో ఆలయానికి చేరుకొని క్యూలైన్ల ద్వారా అమ్మవారికి బోనం సమర్పించారు. భక్తులతో బద్దిపోచమ్మ ఆలయ ప్రాంగణాలన్నీ రద్దీగా మారాయి. కల్లుసాక పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామగిరి–ప్రభాతవార్త

డెంగ్యూ జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ వెంకటరమణా రెడ్డి అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కల్వచర్ల గ్రామంలో డెంగ్యూ వ్యాధి నివారణ పై ర్యాలి నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సంధర్భంగా సర్పంచ్ గంట పద్మ మాట్లాడుతు డెంగ్యూ వ్యాది ధోమల వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ ధోమలు నీటిలో పెరుగుతాయని అవి పగలు మాత్రమే కుడతాయని తెలిపారు. మన ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పాడుబడిన ప్లాస్టిక్ వస్తువులు, ఇతర పనికిరాని వస్తువులు ఉంచినట్లయితే వర్షపు నీళ్లు, ఇతరేతర నీరు చేరి ఈ దోమలు గుడ్లు పెడతాయని ప్రతి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను లేకుండా చూసుకోవాలని సూచించారు. అలాగె దోమల నివారణకు మస్కిటో కాయిల్స్, దోమతెరల ద్వార నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. డెంగ్యూ వ్యాధి విషయంలో జాగ్రత్తగా ఉండాలని గ్రామంలో ప్రతి శుక్రవారం ఫైడే, డ్రైడే



నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పీ. దీరజ, పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్, ఎంపిటిసి కొట్టె సందీప్, వేము కనకయ్య, ఏఎన్ఎంలు తార, తిరుమల ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంఘానివృద్ధికి కృషి చేస్తాం

వీణవంక, ప్రభాత వార్త:



రాబోయే కాలంలో రైతుల భాగస్వామ్యంతో సొసైటి ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని విండో చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం వీణవంక మండల కేంద్రంలోని మండల సొసైటి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహులుపల్లి, కనపర్తి రైతులు సొసైటి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరాగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సంఘ భవన నిర్మాణానికి భూమి కొనుగోలుకు సభ ఆమోదం తెలిపింది. అనంతరం చైర్మన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.... సొసైటి అభివృద్ధిలో జిల్లాలోనే మొదటి స్థానంలోనే ఉందన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి వనమాల సాధావ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ మేరి, డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి, తిరుమల, సమ్మిరెడ్డి, కావ్య శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా ఆన్‌లైన్ క్విజ్

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**



గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్‌ను నిర్వహిస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్‌కు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎన్ఎస్‌యుఐ జిల్లా సెక్రటరీ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై ఈ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ మాదిరిగా, ప్రియాంక గాంధీ తెలంగాణ యువతకు ఉపాధి భరోసా కల్పించేందుకు హైదరాబాద్‌లో యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించిన అనంతరం ఆ డిక్లరేషన్ స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ యువత మేధాశక్తిని మేల్కొలిపేందుకు ఈ క్విజ్ కాంపిటీషన్‌ను రూపొందించారని, ఈ క్విజ్ కాంపిటీషన్‌లో రామగుండం నియోజక వర్గంలోని యువత పెద్ద ఎత్తున పాల్గొనేందుకు ఎన్ఎస్‌యుఐ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పెండ్యాల మహేష్, సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, దూళికట్ట సతీష్, గాదె సుధాకర్, మాదరవేన కిరణ్, అల్లి శంకర్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్‌గా లింగంపల్లి

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్‌గా లింగంపల్లి రాజేష్ నియమితులయ్యారు. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ మంగళవారం నియామకపు ఉత్తర్వులు అందజేశారు. పార్టీ విస్తరణకు పాటు పడటంతోపాటు పార్టీ కార్యక్రమాలను, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో ముందుండాలని ఆయనకు ఎమ్మెల్యే సూచించారు.



## మానవ సంభంధాలను గుర్తు చేసేది చిరుతల రామాయణం

**-మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ**

రామగిరి–ప్రభాతవార్త



మానవ సంభంధాలను గుర్తు చేసేది చిరుతల రామాయణం అని మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ అన్నారు. రామగిరి మండలంలోని పన్నూరుగ్రామంలో చిరుతల రామాయణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతు రామాయణం మనషుల సంభంధాలను పూర్తిగా వివరిస్తాయని మూడురోజుల చిరుతల రామాయణం లో ప్రతీ ఒక్కరూ కొన్ని సంధర్భాల్లో ఏడుస్తూ, నవ్వుతూ ఉంటారని గుర్తుచేశారు. రామాయణంమహాభారతం, సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రస్తుత సమాజంలో టీవీలు, సెల్ ఫోన్ల ద్వార మానవ సంభంధాలు తెగిపోయాయని చెప్పారు. కాబట్టి వాటికి దూరంగా ఉండి నీతితో కూడిన రామాయణం మహాభారతాలు వీక్షించాలని కోరారు. చిరుతల రామాయణంప్రదర్శనలో ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కనవేని రవి యాదవ్ విష్ణుమూర్తి పాత్రలో చేసిన ప్రదర్షన పలువూరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడ పోటీలను సందర్శించిన అదికారులు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని హరికిషన్‌ఇప్పునపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడ మైదానంలో నిర్వహిస్తున్న సిఎం కప్పు 2023 క్రీడలను అధికారులు సందర్శించారు. మూడు రోజులు నిర్వహించే ఈ ఆటల పోటీలలో అథ్లాటిక్స్ కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ నిర్వహించారు. ప్రత్యేకాధికారి రాంబాబు, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, ఎంపిఒ రాజగోపాల్, మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, తదితరులు సందర్శించారు. పట్టణంలోని మహిళా స్వశక్తి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకం దారులకు అవగాహాన సదస్సు

రామడుగు ప్రభాతవార్త:



రెండవ విడత గొర్రెల పంపిణి పథకంలో భాగంగా మంగళవారం రంగసాయిపల్లి గ్రామంలోని ఐతు వేదిక ప్రాంగణం వద్ద ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహాకార సంఘం లబ్దిదారులకు పశు వైద్యాధికారులు అవగాహాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా మండల పశు వైద్యాధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతిలబ్దిదారుడు తన వంతు వాటా ధనం 43750 రూపాయలు చెల్లించి సంబందిత దృవపత్రాలు స్థానిక పశు వైద్యాధికారికి అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ఆదేశాల మేరకు ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారితో కూడిన టీమ్‌ను నియమించడం జరిగిందని ఇందులో పశు వైద్య అధికారులు ఎవరు ఉండరని తెలిపారు. జిలాల అధికారితో కూడిన టీమ్ లబ్దిదారులను తమవెంట తీసుకుని గొర్రెలు లభించే ప్రాంతాలకు తీసుకెళ్లి లబ్దిదారులకు నచ్చిన గొర్రెలు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాదు పద్మ మునిందర్ రెడ్డి, సంఘం నాయకులుకోరె గట్టయ్య, మ్యాకల చిన్న బీరయ్య, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదలాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



రౌడీ షీటర్లు సత్రవర్తనతో మెదలాలని సుల్తానాబాద్ ఎస్ఐ విజయేందర్ సూచించారు. మంగళవారం రౌడీ షీటర్లు, నేర ప్రవర్తన కలిగిన వ్యక్తులతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతీ ఒక్కరికి తగు సూచనలు చేశారు. నేర ప్రవృత్తికి అందరూ దూరంగా ఉండాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పిడి యాక్ట్‌లు సైతం పెడుతామని హెచ్చరించారు. పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత గొడవలకు దిగినా, సమాజంలో గొడవలు సృష్టించి తీవ్ర పరిణామాలుంటాయని అన్నారు. గొడవలకు తావు లేకుండా ఉంచిగా ఉండాలని సూచించారు.

# తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా ఆన్‌లైన్ క్విజ్

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్‌ను నిర్వహిస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్‌కు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎన్ఎస్‌యుఐ జిల్లా సెక్రటరీ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై ఈ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ మాదిరిగా, ప్రియాంక గాంధీ తెలంగాణ యువతకు ఉపాధి భరోసా కల్పించేందుకు హైదరాబాద్‌లో యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించిన అనంతరం ఆ డిక్లరేషన్ స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ యువత మేధాశక్తిని మేల్కొలిపేందుకు ఈ క్విజ్ కాంపిటీషన్‌ను రూపొందించారని, ఈ క్విజ్ కాంపిటీషన్‌లో రామగుండం నియోజక వర్గంలోని యువత పెద్ద ఎత్తున పాల్గొనేందుకు ఎన్ఎస్‌యుఐ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పెండ్యాల మహేష్, సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, దూళికట్ట సతీష్, గాదె సుధాకర్, మాదరవేన కిరణ్, అల్లి శంకర్ తదితరులున్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదలాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదలాలని సుల్తానాబాద్ ఎస్ఐ విజయేందర్ సూచించారు. మంగళవారం రౌడీ షీటర్లు, నేర ప్రవర్తన కలిగిన వ్యక్తులతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతీ ఒక్కరికి తగు సూచనలు చేశారు. నేర ప్రవృత్తికి అందరూ దూరంగా ఉండాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పిడి యాక్ట్‌లు సైతం పెడుతామని హెచ్చరించారు. పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత గొడవలకు దిగినా, సమాజంలో గొడవలు సృష్టించి తీవ్ర పరిణామాలుంటాయని అన్నారు. గొడవలకు తావు లేకుండా ఉంచిగా ఉండాలని సూచించారు.

## జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండల కేంద్రంలో మంగళవారం మండల వైద్య అధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలోని వైద్య బృందం భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు'డెంగ్యూ అంతం మన అందరి పంథం' , 'పరిసరాల పరిశుభ్రతను పాటించాలి', 'దోమలు నిలువ లేకుండా చూసుకోవాలి', 'ప్రతీ శుక్ర మంగళవారాలు డ్రైడేను పాటించాలి' వంటి నినాదాలతో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలిని నిర్వహించారు. అనంతరం వారు దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, పిహెచ్ఎన్ శ్యామల, ఎస్‌యూవో రమేష్, హెల్త్ అసిస్టెంట్ జి.రవీంద్రనాథ్, హెల్త్ సూపర్‌వైజర్లు అనిత, ప్రభావతి, ఫార్మసిస్ట్ రాజు, ఎస్ఎన్ మానస, ఎఎన్ఎమ్‌లు, ఆశాలు పాల్గొన్నారు.

## కెటిఆర్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్న బిఆర్ఎస్‌వి నవాజ్

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు నవాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కెటిఆర్ ట్రోఫీలో భాగంగా రెండవ రోజు మంగళవారం నవాజ్ టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెటిఆర్ కెటిఆర్ క్రికెట్ లీగ్ సీజన్ వన్ పేరుతో ఈ సంవత్సరం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని సుమారు యాభై టీముల పోటీల్లో పాల్గొంటున్నాయని, క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు ఉత్సాహాన్ని కల్గిస్తాయి. కాబట్టి వేసవి కాలం సెలవుల్లో యువతలోని నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భరత్, నాని, రాజేందర్, బాలయ్య, సాయి, యాదగిరి, క్రీడాకారులు తదితరులున్నారు.

## బిఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్‌గా లింగంపల్లి

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్‌గా లింగంపల్లి రాజేష్ నియమితులయ్యారు. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ మంగళవారం నియామకపు ఉత్తర్వులు అందజేశారు. పార్టీ విస్తరణకు పాటు పడటంతోపాటు పార్టీ కార్యక్రమాలను, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో ముందుండాలని ఆయనకు ఎమ్మెల్యే సూచించారు.




## మద్దికుంట ఐకెపి కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామ ఐకెపి కేంద్రాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో జాప్యం, అవకతవకలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సింగ్ విండో కేంద్రాలలో నెల రోజులు అవుతున్నా 25శాతం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేదని, ఇటువంటి పరిస్థితుల్లో రైతులను ఎన్నడూ లేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారని ఆరోపించారు. 100 లారీలకు పైచిలుకు వడ్లు కొనుగోలుకు సిద్ధంగా ఉన్నప్పటికీ కొ నుగోలు చేయడంలో చాలా జాప్యం వహిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేసి, తడిసిన ధాన్యానికి సైతం మద్ధతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, ధన్నాయక్ దామోదర్, చిలుక సతీష్, నాయకులు, కార్యకర్తలు, రైతులున్నారు.

## రోడ్డుపై అమ్లేట్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో భానుడు భగ్గుమంటు న్నాడని, ఇక్కడ ఎండ వేడి పరిస్థితిని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సింగరేణి ఆర్జీ 2 ఒసిపి 3 కార్మికుడు బంగారి కనకరాజు వినూత్నంగా చూపించారు. ఎండ తీవ్రతకు స్థానిక ప్రధాన చౌరస్తా వద్ద వేడెక్కిన రోడ్డుపై కోడిగుడ్డుతో అమ్లేట్ వేసి, రోడ్లు పొయ్యిపై పెనాన్ని తలపిస్తున్నాయని ప్రదర్శించి చెప్పారు. గత వారం, పది రోజులుగా ఇక్కడ భానుడు తన విశ్వరూపాన్ని చూపిస్తున్నాడని, జనం ఈ ఎండ వేడికి తట్టుకోలేకపోతున్నారని చెప్పారు.

## లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



కక్షిదారులు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక అన్నారు. జూన్ 10న నిర్వహించనున్న లోక్ అదాలత్‌కు సంబంధించి మంగళవారం స్థానిక కోర్టు హాల్‌లో సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని సిఐ, ఎస్ఐ, పోలీసులతో జడ్జి ప్రియాంక సమీక్ష సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించబడే పలు సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసుల గురించి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రియాంక మాట్లాడుతూ సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని, ఇరు వర్గాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఇరు వర్గాల కక్షిదారులు సామరస్యంగా రాజీ చేసుకునేందుకు లోక్ అదాలత్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ సమావేశంలో సిఐ ఇంద్రసేనారెడ్డి, సుల్తానాబాద్, శ్రీరాంపూర్, జూలపల్లి ఎస్ఐలు విజయేందర్, శ్రీనివాస్, వెంకట క్రిష్ణ, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

**రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు హన్మండ్లు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా చౌకధరల దుకణముల డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రెడ్డిమల్ల హన్మండ్లు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయం ఎదుట రేషన్ డీలర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కనీస వేతనం అందించాలని అన్నారు. మూడు నెలల కమిషన్ వెంటనే అందించాలని అన్నారు. డీలర్ల అందరు ఆర్ధికంగా చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మంత్రులతో కూడిన ఐక్యవేదిక ద్వారా డీలర్లకు కనీస గౌరవం 30 వేలు ఇవ్వగలరని కోరడం జరిగిందన్నారు. 4క్వింటళ్ల బియ్యం తక్కువగా ఉంటే 6ఎ కేసులు విజిలెన్స్ వారు చేస్తున్న కేసులు చేయవద్ద ని అన్నారు. హెల్త్ కార్డులు అందించాలని అన్నారు. రేషన్ షాపులను సూపర్ మార్కెట్లుగా గుర్తించి నిత్యవసర సరకులను అందుబాటులోకి తీసుకరావలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ల పాల్గొన్నారు.

# సిపిఆర్‌తో గుండెపోటు మరణాల నియంత్రణ

**- ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు**

**ముత్తారం, ప్రభాతవార్త.**
ప్రస్తుత కాలంలో రోజు రోజుకు గుండె పోటు మరణాలు పెరిగిపోతున్నాయని, గుండెపోటు మరణాలను నియంత్రించేందుకు సిపిఆర్ పద్ధతి దోహద పడుతుందని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు, అంగన్ వాడీ, ఈజిఎస్ సిబ్బందికి సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె పోటు వచ్చిన వారికి ప్రాథమిక చికిత్స గా సిపిఆర్ ద్వారా కృత్రిమంగా గుండె ను స్పందించేలా చేయవచ్చని, నోటిద్వారా ఆక్సిజన్‌ను అందించి ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని



చెప్పారు. గుండె పోటుకు గురయ్యే వారిని కాపాడేందుకు ప్రభుత్వ ఆదేశాలతో సిపిఆర్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.వరంధన్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపిఓ బైరి వేణు మాదవ్ తదితరులున్నారు.

# జడ్పి చైర్మన్ పుట్ట జన్మదిన వేడుకలు



**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. మంథని నియోజక వర్గం అభివృద్ధి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఎంతగానో కృషి చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఆయన మంథని నియోజక వర్గానికి మళ్లీ ఎమ్మెల్యే కావాలని ఆకాంక్షించారు. ఆయన నిండు నూరేళ్ల సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉంటూ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల రమేష్, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ భాను కుమార్, మండల ఉపాధ్యక్షులు మహేందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎర్రవెల్లి పాపారావు, నరెడ్ల రాములు, గ్రామ మహిళా అధ్యక్షురాలు అల్లాడి మమత, నాయకులు, కార్యకర్తలున్నారు.

## రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు

**- పెద్దపల్లి ఎస్ఐ మహేందర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ హెచ్చరించారు. గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో విమర్శలు చేసుకుంటున్న వారికి మంగళవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మతపరమైన అంశాలను ప్రస్తావిస్తూ, ఇతర మతాలను కించ పరుస్తూ ప్రకటనలు చేసిన వారిపై చర్యలు తప్పవని, కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా ప్రకటనలు, రాజకీయ పరమైన విమర్శలు చేసినా, వివిధ వర్గాల మధ్య చిచ్చు పెట్టే విధంగా వ్యవహరించిన చర్యలు తీసుకుంటామని, సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్‌లు గ్రూప్‌లో అనవసరంగా విమర్శలు చేసే వారిని వెంటనే గ్రూప్ నుంచి తొలగించాలని, లేకపోతే గ్రూప్ అడ్మిన్ మీద కేసులు నమోదు చేస్తామని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని అన్నారు.

## ఓదెలలో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే దాసరి



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండల కేంద్రంలో డిసిఎంఎస్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర సిఎం కేసీఆర్ రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ పెద్దపల్లి నియోజకవర్గంలో ఐదు మక్కల కొనుగోలు కేంద్రాలకు గాను మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ ఓదెల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందని వారన్నారు. రైతులు కొనుగోలు కేంద్రం వద్దకు 14 శాతం ఉన్న మక్కలను తీసుకువచ్చి మద్ధతు ధర 1962 రూపాయలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, నాయకులు ఐరెడ్డి కిషన్ రెడ్డి, పార్టీ కన్వీనర్ డాక్టర్ సతీష్, ఏఎంసి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, ఆలయ కమిటి డైరెక్టర్ చింతం వెంకటస్వామి, పార్టీ అధ్యక్షులు పోలోజు రమేష్, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, బోడకుంట మహేందర్, నాయకులు లక్ష్మణ్, రాజు, శంకర్, మొగిళి, కుమార్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పురాణాలు మానవాళి జీవితానికి మార్గదర్శకం

**- బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



**ముత్తారం, ప్రభాతవార్త.**
పురాణాలు మానవాళి జీవితానికి మార్గదర్శకమని బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో చిరుతల రామాయణం కళా ప్రదర్శనకు బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనను తిలకించి, ప్రోత్సాహకంగా విరాళాన్ని అందజేశారు. అనంతరం గ్రామస్తులు ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి శ్రీరాముడి ఆశీస్సులు అందరిపై ఉండాలని, కనుమరుగయ్యే మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, రామాయణం మన కుటుంబాలకు మార్గదర్శకమని, తల్లిదండ్రులు, భార్యభర్తలు, అన్నదమ్ములు ఇలా ఉండాలనేది రామాయణం చూసి నేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మడిపోజు వెంకట రాజం , బూత్ అధ్యక్షులు జక్కుల ప్రవీణ్, ఈదునూరి మల్లయ్య, లింగం పెద్ద మల్లయ్య, ఈసంపల్లి శ్రీను, యువ నాయకులు జక్కుల సుధీర్, రాపల్లి మనిసాగర్, జక్కుల ప్రకాష్, బండారి ఆజయ్, బుద్దారపు సంతోష్ కుమార్ తదితరులున్నారు.

## నిరుపేదలకు వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు బస్తీ దవఖానా

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
పట్టణ, పల్లెల్లోని నిరుపేదలకు వైద్య సేవలను అందుబాటులోకి తేవడానికే బస్తీ దవఖానాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు రంగంపల్లి, 15వ వార్డు చందపల్లిలో ఏర్పాటు చేసిన బస్తీ దవఖానాలను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ దవఖానాలో పట్టణ, పల్లె ప్రజలకు అవసరమైన ప్రథమ చికిత్స అందించి, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని, ఇప్పటి వరకు పెద్దపల్లి పట్టణంలో రెండు బస్తీ దవఖానాలు, ఒక మహిళా ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేకోవడం జరిగిందని, జిల్లా కేంద్రంలో మాతా శిశు కేంద్రం నెలకు 300 వరకు సాధారణ ప్రసూతి సేవలు జరుగుతున్నాయని, జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని, ప్రభుత్వ వైద్య రంగాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్తుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మోబిన్, మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, డిఎంఅండ్‌హెచ్ ప్రమోద్, సీనియర్ నాయకులు జడల సురేందర్, కౌన్సెలర్లు పూదరి చంద్రశేఖర్, స్వరూప కుమార్, గాదె మాధవి, షాహీదా సబీర్ ఖాన్, 11వ వార్డు కౌన్సెలర్ పూదరి చంద్రశేఖర్, మహాంత కృష్ణ, కొలిపాక సంధ్య చిరంజీవి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# దోమలను నిర్మూలించి డెంగ్యూ వ్యాధిని తరిమికొట్టాలి

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ దోమ కాటుకు గురికాకుండా దోమ తెరలు వినియోగించి డెంగ్యూ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు పడాలని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మౌనిక అన్నారు. మంగళవారం మల్యాల మండల కేంద్రంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ..... ఎడిస్ ఈజిప్ట్ అనే దోమ ఎక్కువగా పగలు పూటనే ఈ దోమలు కుట్టడం వల్ల డెంగ్యూ బారిన పడే అవకాశాలు ఉన్నాయని, ఈ వ్యాధికి ప్రత్యేకమైన చికిత్స లేదని వ్యాధి బారిన పడకుండా నివారణ ఒక్కటే మార్గమని ఇందుకోసం పరిసరాలలో నీరు నిలువ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దోమ తెరలను వినియోగించుకోవాలని, డెంగ్యూ వ్యాధిని ఎలిసా పరీక్షల ద్వారా నిర్ధారణ జరుగుతుందని ఈ వ్యాధి నిర్మూలనకు ప్రతి వారం ఒక రోజు ఇంటిలో వివిధ సామానులలో నిలిచిన నీరును శుభ్రపరిచి డ్రై డే గా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎం దేవ్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్ సునంద, పిహెచ్ఎన్ నాగలక్ష్మితో పాటు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




# భవన నిర్మాణ కార్మికులు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**మల్యాల, ప్రభాత వార్త:** భవన నిర్మాణ రంగంలో కార్మికులుగా పనిచేస్తున్న వారంతా లేబర్ డిపార్ట్‌మెంట్ చేపడుతున్న హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని మల్యాల జడ్పీటీసీ కొండపలకల రామ్ మోహన్ రావు కోరారు. మంగళవారం మల్యాల మండలం రాజారం గ్రామంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిఎస్‌సి ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఏడిపల్లి అశోక్ సుగుణతో కలిసి ఆయన ప్రారంభించారు. మండలంలో గల భవన నిర్మాణ కార్మికులు ఈ ఆరోగ్య శిబిరంకు వచ్చి 50 రకాల ఉచిత పరీక్షలను జరిపించుకుని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్యాంపు నిర్వాహకులు జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో రాజా రామ్, ఉప సర్పంచ్ పిట్టల శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారిపై దాడిని ఖండించిన సిఎంఓఎఐ



**గోదావరిఖని, ప్రభాతవార్త.** జవహర్ ఖని ఓపెన్ కాస్ట్‌లో సేఫ్టీ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎజి శివప్రసాద్‌పై అదే ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి అనే ఉద్యోగి దాడికి పాల్పడటాన్ని సింగరేణి ఆర్జీ 1 ఏరియా సిఎంఓఎఐ అధికారుల సంఘం అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, కార్యదర్శి డేవిడ్ తీవ్రంగా ఖండించారు. అధికారిపై దాడికి పాల్పడ్డ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరుతూ ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్‌కు మంగళవారం వారు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం నాయకులు చిలుక శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, ఆంజనేయులు, నవీన్, ప్రభాకర్, శ్రీధర్, రాజన్న, పెరుమాల్ల శ్రీనివాస్, బాలసుబ్రహ్మణ్యం తదితరులున్నారు.

# టిఆర్ఎస్ రూలింగ్ రిప్రజెంటివ్ అధికార ప్రతినిధిగా ఆనందం



**పెగడపల్లి, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ రూలింగ్ రిప్రజెంటివ్ అధికార ప్రతినిధిగా మండలంలోని కీచులాటపల్లి గ్రామానికి ఇరుగురాల ఆనందంను నియమిస్తున్నట్లు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అడ్వైజర్ కమిటీ సభ్యులుగా మాదారపు కర్ణాకర్ రావు, కాశెట్టి సత్తయ్య, తోట మోహన్‌రెడ్డి, ఉమ్మెంతుల భాస్కర్ రెడ్డి, గుర్రాల లింగారెడ్డి, పెద్ది శ్రీరాములు, తిర్మని నర్సింహారెడ్డి, తిర్మని రమణారెడ్డి, అన్నెమల్ల కాంతయ్య, నారెడ్డి రాజిరెడ్డి, మడిగల తిరుపతి, నగావత్ తిరుపతి నాయక్, యండి జానీ, పులి రాజేశం, నామ సురేందర్ రావు, సాగి శ్రీనివాస రావు, కొమురెల్లి ఆనందం, పాసం శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి లక్ష్మారెడ్డి, ఆండె వెంకటేశం, క్యాస మల్లారెడ్డిలను నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తారని తెలిపారు.

# చెరువు సుందరీకరణ పనులు నాణ్యతతో చేపట్టాలి

**-జిల్లా సుడా చైర్మన్ జివి. రామకృష్ణారావు**



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ చెరువుకట్టపై చేపడుతున్న సుందరీకరణ పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తిచేయాలని సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అధికారులకు సూచించారు. మంగళవారం సుడా నిధులతో చేపట్టిన చెరువు సుందరీకరణ పనులను జివి రామకృష్ణారావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈచెరువు కట్ట సందర్శకులను ఆకర్షించే విధంగా ఆధునిక హంగులతో రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ మహేందర్, ఏఈ సత్తయ్య, కాంట్రాక్టర్ తోట మధు, గ్రామ ఎంపీటీసీ ఉండింటి సులోచనశ్యామ్సన్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లి శంకర్, దండుబోయిన శేఖర్, కొట్టె రఘు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలి-లింగాపూర్ సర్పంచ్ మురళీధరరావు



**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లింగాపూర్ గ్రామసర్పంచ్ పంచాయితీ భవనంలో పోల్సాని మురళీధర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని గ్రామసర్పంచ్ మురళీధర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతిఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. కంటి పరీక్షలు అనంతరం అవసరం ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోల్సాని కవితపీతాంబరావు, కార్యదర్శి ఆర్.సుష్మా, డా.మైథిలీ, హెచ్ఈఓ జీవన్‌రెడ్డి, వార్డు సభ్యులు సిరిసిల్ల పరశురాం, అదప జమున, గాలిపెల్లి సురేందర్, ఎండి.జుబేర్, అన్నపూర్ణ, ఏఎన్ఎం కళావతి, ఆశావర్కర్లు కళావతి, జ్యోతి, పుష్పలత, మహేశ్వరి, శ్రీలత, నిర్మల గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయి : సిఐ

**వీణవంక, ప్రభాత వార్త:** క్రీడలు శారీరక ధృడత్వాన్ని పెంపొందింపజేయడంతో పాటు



ఆహ్లాదాన్ని పోటీ తత్వాన్ని పెంచుతాయని జమ్మికుంట రూరల్ జె. సురేష్ అన్నారు. పోలీసులు మీకోసం లో భాగంగా మంగళవారం మండలంలోని ఎలబాక గ్రామంలో యువతకు క్రీడ సామాగ్రిని సిఐతో పాటు ఎస్ఐ శేఖర్ రెడ్డి అందజేశారు. పిల్లలు వేసవికాలంలో కుంటలు, బావులు, చెరువులు వద్దకు ఒంటరిగా వెళ్ళవద్దని, ఈతలు నేర్చుకునేటప్పుడు నిపుణుల సమక్షంలో నేర్చుకోవాలని ఈ విషయంలో తల్లిదండ్రులు, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నివారించాలని సిఐ వారికి సూచించారు. అదే విధంగా పిల్లలు మొబైల్ వాడుతున్నప్పుడు తల్లిదండ్రులు దృష్టి పెట్టి సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పిల్లలు చెడు వ్యసనాలకు పాల్పడకుండా దృష్టి సారించాలని అన్నారు. ఆడపిల్లలను వేధిస్తే చట్టాలు కఠినంగా ఉన్నందున వారిని ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షుడు వీరారెడ్డి, రైతు సమితి అధ్యక్షులు తిరుపతి రెడ్డితో పాటు యువత పాల్గొన్నారు.

# కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఆదాయం కోటి 30 లక్షలు

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 12 నుండి 15 వరకు జరిగిన పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ రకాల టిక్కెట్లు అమ్మకం ద్వారా ఆలయానికి రూ. ఒక కోటి 30 లక్షల 43 వేల 525 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఇందులో భక్తులు దీక్షల విరమణ ద్వారా రూ. 27 లక్షల 46 వేల 100, కేశఖండనం టికెట్ల ద్వారా రూ. 8 లక్షల 73వేల 150, ప్రత్యేక దర్శనం రూ. 15 లక్షల 68వేల 500, లడ్డు, ప్రసాదాల అమ్మకం ద్వారా రూ. 63 లక్షల 69వేల 720, పులిహోర ప్రసాదం ద్వారా రూ. 12 లక్షల 14వేల 255, అర్జిత సేవల ద్వారా రూ. 2 లక్షల 71 వేల 800 ఆదాయం సమకూరినట్లు ఈవో వెంకటేష్ తెలిపారు.

# ఇళ్ల స్థలాలు, ఇండ్లు సాధించుకునే వరకు పోరాడుదాం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు కోసం ఇప్పుడే అమరణ నిరాహార దీక్షలు చేయడం వద్దని, జూన్ రెండు వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ అధ్యక్షతన పెద్దపల్లిలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ మాట్లాడారు. టియుడబ్ల్యూజె ఐజెయు సంఘానికి 57 ఏళ్ల పోరాట వారసత్వం ఉందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలోనూ అనేక హక్కులను, సమస్యలను ఈ సంఘం ద్వారానే పరిష్కరించుకున్నామని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు.



వచ్చే నెలలో రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయం తీసుకోబోతున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి పెద్దపల్లి జిల్లాకు చెందిన ఏ ఒక్క జర్నలిస్టు కూడా ఇంటి స్థలం గానీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు గానీ మంజూరు కాలేదని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధ్యక్షుడు సంపత్ అమరణ నిరాహార దీక్ష చేయాలని నిర్ణయం తీసుకోవడం సాహసోపేతమైనదని ఆయన అన్నారు. కానీ ఆ కార్యక్రమం ఇప్పుడే చేపట్టవద్దని, మరోసారి దశల వారీగా పోరాటం చేద్దామని ఆయన సూచించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకుంటే మలి విడత పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జూన్ 2వ తేదీ వరకు జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులు అందరూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. అలాగే మండల కేంద్రాల్లో ఒక రోజు నిరసన ర్యాలీలు నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఉన్న మూడు అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రాల్లోనూ నిరసన దీక్షలు చేపట్టాలని అన్నారు. ఈ నెలాఖరులో ఛలో కలెక్టరేట్ పేరిట జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టి, జిల్లా కలెక్టర్‌కు వినతి అందజేయాలని ఆయన సూచించారు. జిల్లా అధ్యక్షులు సంపత్ మాట్లాడుతూ జూన్ 2న అమరణ నిరాహార దీక్ష చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర అధ్యక్షుల సూచన మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని ప్రకటించారు. ఈ నెలాఖరు వరకు చేపట్టబోయే నిరసన కార్యక్రమాల తేదీలను ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. జర్నలిస్టులు అందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జాతీయ కౌన్సెల్ సభ్యుడు ఎం.వంశీ, రాష్ట్ర కౌన్సెల్ మెంబర్ టికె శ్రీనివాస్, జిల్లా దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సీపల్లి రాజేశం, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్ విజయ్ కుమార్, పోతరాజు సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పెండ్యాల రామ్‌కుమార్, జాయింట్ సెక్రటరీలు కొమురవెల్లి భాస్కర్, కె.చంద్రమోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ముత్యాల నర్సయ్య, బాలసాని రాజయ్య, సురబి శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వార్త బ్యూరో గడ్డం రవీందర్, స్టాఫ్ రిపోర్టర్ ఆరెల్లి మల్లేష్, కెవెల్ మూర్తి యాదవ్, గౌస్ పాషా, గిరవేణ రాకేష్, బాలాజీ సింగ్, తాటిపల్లి శ్రీనివాస్, ఇజ్జగిరి శ్యాం, దబ్బెట శంకర్, ఆర్.మృత్యుంజయం, పెద్దపల్లి, పాలకుర్తి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి, కొంకటి రవీందర్, యూనియన్ పెద్దపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరమల్ల విద్యాసాగర్, ఆకుల రమేష్, సాక్షి రిపోర్టర్ శ్రీనివాస్, గొర్రె తిరుపతి, మాదాసు శ్రీనివాస్, పి.కుమార్ తదితరులున్నారు.

# వేసవి దుక్కులతో యాజమాన్య పద్ధతులు

కోనరావుపేట,ప్రభాతవార్త

వేసవి దుక్కుల్లో యాజమాన్య పద్ధతులు పాటిస్తే, అధిక దిగుబడులు సాధించడంతో పాటు ప్రయోజనాలు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ సూచిస్తున్నారు. వేసవిల్లో దుక్కుల్లో పలు సూచనలు, సలహాలు పాటిస్తే, రైతులకు కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు.వేసవి కాలంలో దుక్కులు దున్నడం వల్ల పొలంలో తేమను నిలుపుకునే శక్తి పెరుగుతుందన్నారు. భూమిలోని గట్టి పొరలు విడిపోయి,భూమి గుల్లబారుతుంది. సూక్ష్మజీవులు,వానపాములు పెరిగి సేంద్రియ పదార్థాలు పెరుగుతాయన్నారు. కలుపు మొక్కలు నశించి, భూమి సారవంతం, ఈ రెండింటి వల్ల ఎరువులు, పెస్టిసైడ్స్ తక్కువగా ఉపయోగించడం వల్ల లాభాలను పొందే అవకాశం ఉంటుందన్నారు. పంటలను ఆశించే చాలా రకాల పురుగులు, ఇప్పుడు నిద్రావస్థలో ఉంటాయని, దుక్కుల కారణంగా పైకి వచ్చి పశువులకు ఆహారం కావడం కానీ లేక ఎండకు మరణించడం కానీ జరుగుతుందన్నారు. శిలీంద్ర బీజాలు కూడా భూమి లోపల పొరల నుంచి బయటకు రావడం, ఎంత తీవ్రతను ఇవి కూడా నశిస్తాయన్నారు.లోతైనా దుక్కుల వల్ల లోపలి వరకు భూమి పొరలుగా విడిపోయి, మొక్కల వేళ్లు కూడా లోతు వరకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. క్షారాలు, లవణాలు భూమి లోపలి పొరలను చేరుకొని పై భాగం సరైనా పీహెచ్‌తో ఉంటుందన్నారు. గత పంటకు సంబంధించిన మొక్కలు, వేళ్ళ భూమిలో కుళ్లిపోయి,ఎరువుగా మారతాయని, ఎలుకల బెడద కూడా తగ్గుతుందన్నారు. గత పంటకు చ ఎందిన అవశేషాలు, మొక్కల పేర్ల ద్వారా ఏవైనా విష పదార్థాలు విడుదలై ఉంటే అవి పూర్తిగా నాశనమవుతాయని అన్నారు. వాలుకు అడ్డుగా దుక్కులు దున్నడం వల్ల నేల కోతకు గురి కాకుండా ఉంటుందన్నారు. వేసవిలో దుక్కులు దున్నకుండా నేలలు అలాగే వదిలేయడం వల్ల కలుపు మొక్కలు పెరిగిపోతాయని, ఇవి నేలలోని నీటిని, పోషకాలను లాగేస్తాయన్నారు. పంట సమయానికి భూమిని నిస్సారంగా మారుస్తాయన్నారు. దుక్కులు దున్నడం వల్ల వీటి బెడద తగ్గుతుందన్నారు. ముందుగానే దుక్కి దున్ని ఉంచుకోవడం వల్ల వర్షాలు ప్రారంభం కాగానే ఖరీఫ్ పంటలు వేసుకోవచ్చాన్నారు. ఏమైనా సందేహాలుంటే అందుబాటులో ఉండే ఏఈవోలను రైతు వేదికలో సంప్రదించాలని వెంకట్రావమ్మ వివరించారు.

# నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం

కరీంనగర్ ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందినట్లైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు అన్నారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో ఉంచుకొని కొందరు వ్యాపారులు, మధ్య దళారీలు రైతులను మోసం చేసేందుకు నకిలీ విత్తనాలను విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందని తెలిపారు. రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా ముందస్తు చర్యలకై కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై కరీంనగర్ పోలీస్ కమిషనర్ మంగళవారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. ఎవరైనా వ్యాపారస్తులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులుకుగాని లేదా టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఫోన్ నెంబర్ 8712670760, ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 87126 70708లకు సమాచారం అందించాలని కోరారు.



సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు నగదు పారితోషికం అందజేస్తామని ప్రకటించారు. నకిలీ విత్తనాల విక్రయాలపై కమిషనరేట్ పోలీసులు ఉక్కుపాదం మోపుతారని తెలిపారు. నకిలీ విత్తనాల సరఫరా, విక్రయాల వ్యవహారంలో ప్రత్యక్షంగా కాని పరోక్షంగా సంబంధం ఉన్న వ్యాపారులు, వ్యక్తులు, సంస్థలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనరేట్ వ్యాప్తంగా స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక బృందాలకు చెందిన పోలీసులు నకిలీ విత్తనాల విక్రయాల నియంత్రణకు తనిఖీలను నిర్వహించనున్నారని చెప్పారు.

# డీజేలు పెడితే క్రిమినల్ కేసులు నమోదు

కోనరావుపేట,ప్రభాతవార్త

ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాల్లో డీజేలు పెడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.మంగళవారం డీజేల యజమానులను ఆయన తహసీల్దార్ రవికాంత్ ఎదుట బైండోవర్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుమార్లు పోలీసుల అనుమతులు లేకుండా డీజేలు పెట్టవద్దని హెచ్చరించినప్పటికీ, యధావిధిగా గ్రామాల్లో డీజేలను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. అందుకే మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మైలారం వెంకటేశం, నిమ్మపల్లి గ్రామానికి చెందిన నేదునూరి మల్లేశం, నిజామాబాద్‌కు చెందిన వంగపల్లి వంశీ,పల్లిమక్తకు చెందిన ఎనగంటి మహేష్,కనగర్తి బంగారు రవి, సుద్దాల కాదాసు నర్సయ్య, కోనరావుపేట పని తిరుపతి, సుద్దాల కుడుకల మహిపాల్, నాగారం కీసరి రాజు, కనగర్తి పిట్టల వంశీలను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. మండలంలో ఎవరైనా డీజేలను ఏర్పాటు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలి

కరీంనగర్ ప్రభాతవార్త:



జిల్లాలోని రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు చేపట్టాలని, నకిలీ, కాలంచెల్లిన విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు. మంగళవారం వానాకాలం సీజన్ పంటల ప్రణాళిక, విత్తనాల సరఫరా, నకిలీ విత్తనాలను అరికట్టడం తదితర అంశాలపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కాలంచెల్లిన విత్తనాల గురించి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని ఫర్టిలైజర్ షాపుల లైసెన్సులను తనిఖీ చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగుపై కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే వారికి డ్రిప్‌ను త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతివారం జిల్లాలో సమీక్షిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీధర్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

కరీంనగర్ ప్రభాతవార్త:



చొప్పదండి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనలో మృతి చెందిన హోంగార్డు ఇప్పారావు సదయ్య కుటుంబానికి మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు ఆర్థిక సహాయం అందజేశారు. గత ఏప్రిల్ 29న సైదాపూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హోంగార్డు ఇప్పారావు సదయ్య(45) మృతి చెందిన విషయం విదితమే. మంగళవారం పోలీస్ కమిషనర్ మృతి చెందిన హోంగార్డు భార్య జయ, కూతుర్లు వైష్ణవి,స్నేహితలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసిపి కరుణాకర్‌రావు, చొప్పదండి సిఐ రవీందర్, ఎస్సై ఉపేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే త్యాగాల కుటుంబం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కాంగ్రెస్ అంటేనే త్యాగాల కుటుంబం అని పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పెద్దపల్లిలోని అరికె గార్డెన్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ అరాచక పాలన కొనసాగిస్తున్నారని, ప్రశ్నిస్తే పోలీసుల ద్వారా తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అంతేగాకుండా పెద్దపల్లి నియోజక వర్గంలో ఇసుక మాఫియా, మట్టి మాఫియా దోపిడీతో కోట్లు దోచుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తుందని ఆయన అన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు మాట్లాడుతూ దళిత బంధు పథకంలో బిఆర్ఎస్ నాయకులు మూడు లక్షల కమీషన్‌లు తీసుకుంటున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ 2018లో మేనిఫెస్టోలో ప్రకటించిన ఏ ఒక్క హామి నెరవేర్చలేదని ఆయన సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని వాగ్దానం చేసి ఇప్పటి వరకు దళితులకు తెలంగాణ వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ ఒక్క ఎకరం కూడా పంపిణీ చేయడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2.5లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. అంతేగాకుండాద పంచాయతీ కార్యదర్శుల రెండు సంవత్సరాల ప్రొబేషన్ పూర్తి చేసుకొని విధులు నిర్వహిస్తే మూడు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయకపోవడం



బిఆర్ఎస్ ప్రభుత్వానికి సిగ్గు చేటని ఆయన అన్నారు. అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 2న నిర్వహించనున్న రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ పోస్టర్ ఆవిష్కరించారు. విజేతలకు బహుమతులుంటాయని తెలిపారు. సమావేశంలో నాయకులు నూగిల్ల మల్లయ్య, కాల్వల శ్రీనివాస్, ఎస్‌కె.అక్బర్ అలీ, పెండియాల మహేష్, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, తాండూరి శ్రీమాన్, నెత్తెట్ల కుమార్, బొంకూరి అవినాష్, మొటం రవి, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

# విద్యారంగంపై సీఎం కేసీఆర్‌కి సమీక్ష చేసే సమయం లేదా?

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా విద్యారంగం పట్ల ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్‌కి విద్యారంగంపై సమీక్ష చేసే కనీస సమయం లేద అని? కరీంనగర్ ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విద్యార్థి, యువతను మతాల పేరిట రెచ్చగొట్టడం తప్ప విద్యార్థి, యువత కోసం చేసింది ఏమి లేదని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మణికంఠరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు సమస్యలకి నిలయంగా మారాయని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం హామీ ఇప్పటికీ అమలు కాలేదని, సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు సొంత భవనాలు కనీస మౌలిక వసతులు లేవని, మెస్ ఛార్జీలు పెంపు లేదని, యూనివర్సిటీ విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, యూనివర్సిటీల అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ యూనివర్సిటీలను రాష్ట్రంలో నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టడం లేదని, రాష్ట్రంలో ఉన్నత విద్య బిటెక్ చదువుల కంటే ఎల్‌కెజి, యుకెజి చదువుల ఫీజులు ఎక్కువగా ఉన్నాయని, రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు, యూనివర్సిటీలు పూర్తిగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులవి, నాయకులవని వారే విద్య దోపిడీ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు పట్టించుకోవడం లేదని, రాష్ట్రంలో విద్య పేద వారికి అందని ద్రాక్షగా మారిందని, సీఎం కేసీఆర్‌కి పార్టీ, ఓట్లు, సీట్లపై ఉన్న ప్రేమ విద్యార్థులపై లేదని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్ష చూపిస్తున్నాదని, తెలంగాణకి కేటాయించాల్సిన విద్యాసంస్థలను కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదని, ఎంపీ బండి సంజయ్ కరీంనగర్‌లో ఐఐటి కేటాయింపుపై మాట్లాడటం లేదని, విద్యార్థి యువతను రెచ్చగొట్టి రాజకీయ పబ్బాం గడపడం తప్ప విద్యార్థి, యువత కోసం చేసింది ఏంటో చెప్పాలని అన్నారు. కేంద్రం నుండి ఐఐటి, జిల్లాకో నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు, ఐఐఎం లాంటి అనేక విద్యాసంస్థలను తెలంగాణలో ఏర్పాటు చేయాలని, తెలంగాణ విభజన హామీ చట్టం చెప్పిన మోడీ ప్రభుత్వం గత 9 సంవత్సరాలు నుండి ఒక్క విద్యాసంస్థ కూడా తెలంగాణకి కేటాయించలేదని, రాష్ట్రంలో మరో నెల రోజుల్లో విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపధ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగంపై సమీక్ష నిర్వహించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని మణికంఠరెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నాయకులు సందీప్‌రెడ్డి, రాజేష్, బొల్లి సాయి, వినయ్ రెడ్డి, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు ఎఐటియుసి నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో యాజమాన్యం గత సంవత్సరం నూతనంగా ఓసిపి 5 ఇంక్లయిన్‌ను ఓసిపి 5గా మార్చడం జరిగిందని, ఓసిపి 5 ప్రారంభమైనప్పటి నుంచి పాత మిషనరీతో కార్మికులచే రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి చేయించారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కన్వీనర్ ఆరెపల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్, మాదన మహేష్, ప్రాజెక్ట్ కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ అన్నారు. మంగళవారం వారు ప్రాజెక్ట్ ఆఫీసర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, వినతి అందజేశారు. ప్రస్తుతం ఓసిపి 5లో పాత మిషనరీ సరిగా పని చేయడం లేదనే సాకుతో యాజమాన్యం కొత్త మిషనరీ తెప్పించకుండా, ప్రైవేట్ వారికి షవల్, లోడర్, డోజర్‌లను ప్రవేశ పెట్టడానికి ప్రయత్నం చేస్తుందని, దీన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల నారాయణ, రావిశెట్టి శ్రీనివాస్, బలుసు రవి, తాని



రాజబాబు, ఆకునూరి శంకరయ్య, పి.రామారావు, ఎం.ఎ.గౌస్, శనిగల శ్రీనివాస్, మిట్ట శంకర్ తదితరులున్నారు.

# వైభవోపేతంగా నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లక్కారం గ్రామంలో గల శ్రీ కోదండ రామాయలంలో నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం మంగళవారం వైభవోపేతంగా జరిగింది. ఆచార్యులు కె.శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని చేపట్టారు. ముందుగా ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం వేద మంత్రోచ్ఛరణ నడుమ నవగ్రహాల ప్రతిష్టాపన చేపట్టారు. గ్రామ సర్పంచ్ అత్తె లలిత చంద్రమౌళి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నవ గ్రహ హోమంలో పాల్గొన్నారు. కాగా ఈ ప్రతిష్టాపన మహోత్సవానికి గ్రామంతోపాటు చుట్టూ పక్కల గ్రామాల నుంచి వందలాదిగా తరలివచ్చారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. మహిళలు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి, రైతు బంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్‌తోపాటు గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్ణాటక తరహాలో తెలంగాణలో సిపిఎస్ రద్దు చేయాలి

ముత్తారం, ప్రభాతవార్త.

కర్ణాటక రాష్ట్రం తరహాలో తెలంగాణలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని టిఎస్‌సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షులు లింగం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణలో సిపిఎస్‌ను రద్దు చేసి, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, 1.72లక్షల ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించాలని, జీవో నెంబర్ 28ని ఉపసంహరించి, పిఎఫ్ఆర్‌డిఎ నుంచి వైదొలగాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 80కి పైగా స్థానాలు వెయ్యి, రెండు వేల ఓట్లతోనే కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారని, అందుకే ఉద్యోగస్తులు ఖచ్చితంగా మద్దతు ఇచ్చినట్లుగా అర్థమవుతుందని అన్నారు. ఇప్పటి వరకు ఐదు రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించి, ఆయా రాష్ట్రాల్లో అమలుకు చర్యలు చేపట్టాయని అన్నారు. అందులో భాగంగా రాజస్థాన్, ఝార్ఖండ్, ఛత్తీస్ ఘడ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, అదే దారిలో కర్ణాటక కూడా సిద్ధపడిందని, ఇదే తరహాలో తెలంగాణలో కూడా అమలు పరచాలని డిమాండ్ చేశారు.



# చందనాపూర్ గ్రామస్తులతో సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రభావిత గ్రామం చందనాపూర్ గ్రామస్తులతో మంథని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, జిఎం చింతల శ్రీనివాస్ మంగళవారం సమావేశం నిర్వహించారు. జిడికె 11వ గని భూగర్భ పనుల పురోగతి, బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా ఉండేందుకు గ్రామంలోని ఎస్సీ కాలనీని కాళీ చేయించడంపై గ్రామస్తులతో మాట్లాడారు. దీనికి కలెక్టర్ కూడా సానుకూలంగా ఉన్నారని తెలుపుతూ, గ్రామస్తులకు రావాల్సిన సదుపాయాలు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ తదితర విషయాలపై గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్టేట్స్ మేనేజర్ బాలసుబ్రహ్మణ్యం, సాంబ శివ రావు, సర్వే ఆఫీసర్ ప్రభాకర్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, గ్రామస్తులు, నాయకులున్నారు.

## ఈ-పాస్ యంత్రాల ద్వారా సకాలంలో రైతులకు ఎరువులు అందేలా పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈ పాస్ యంత్రాల ద్వారా సకాలంలో రైతులకు ఎరువులు అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాణ, జిల్లాలోని వ్యవసాయాధికారులు, లైసెన్స్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2023 పంటలో అవసరమైన ఎరువులు సకాలంలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా పక్కా ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఎరువులను 40శాతం మార్క్ ఫెడ్ ద్వారా, 20 శాతం ఆగ్రో ద్వారా, 40శాతం ప్రైవేట్ వ్యక్తుల ద్వారా సకాలంలో సరఫరా చేస్తామని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ఉన్న 339 రిటైల్ డీలర్లు ఈ పాస్ యంత్రాల ద్వారా ఎరువుల విక్రయాలు తప్పనిసరిగా జరిగే విధంగా చూడాలని అన్నారు. డీలర్లు లైసెన్స్ ఉన్న చోట ఫాస్ తప్పనిసరిగా ఈ పాస్ ద్వారా విక్రయాలు జరగాలని, సదరు డీలర్లు అదనపు పాయింట్లలో విక్రయాలు చేయాలనుకుంటే ఈ పాస్ యంత్రాలతో చేయవచ్చని, కానీ లైసెన్స్ షాప్ మాత్రం మూసివేయడానికి వీలు లేదని అన్నారు. వానాకాలం 2023 సీజన్‌లో మన జిల్లాలో 33వేల 323 మెట్రిక్ టన్నుల యూరియా, 8వేల 552 మెట్రిక్ టన్నుల డిఎపి, 7వేల 125 మెట్రిక్ టన్నుల ఎంఒపి, 25వేల 488 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 600 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పి, 250 మెట్రిక్ టన్నుల సిటి కాంపోస్ట్ మొత్తం 75వేల 338 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం అవుతాయని, ప్రస్తుతం మన వద్ద జిల్లాలోని గోడౌన్లలో 35వేల 654 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఉన్న రేక్ పాయింట్ల వద్ద నుంచి ఎరువుల పకడ్బందీగా పంపిణజరిగేలా రేక్ పాయింట్ అధికారి చర్యలు తీసుకోవాలని, కంపెనీ ప్రతినిధులు ఐడిలను సకాలంలో అందజేయాలని, డ ఇమాండ్ సమయంలో సైతం ఎలాంటి లోటూ రాకుండా అప్రమత్తంగాఉండాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి డి.ఆదిరెడ్డి, డీలర్లు, వ్యవసాయాధికారులు తదితరులున్నారు.

## లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి : జడ్జి ప్రియాంక



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** కక్షిదారులు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక అన్నారు. జూన్ 10న నిర్వహించనున్న లోక్ అదాలత్‌కు సంబంధించి మంగళవారం స్థానిక కోర్టు హాల్‌లో సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని సిఐ, ఎస్ఐ, పోలీసులతో జడ్జి ప్రియాంక సమీక్ష సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించబడే పలు సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసుల గురించి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రియాంక మాట్లాడుతూ సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని, ఇరు వర్గాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఇరు వర్గాల కక్షిదారులు సామరస్యంగా రాజీ చేసుకునేందుకు లోక్ అదాలత్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ సమావేశంలో సిఐ ఇంద్రసేనారెడ్డి, సుల్తానాబాద్, శ్రీరాంపూర్, జూలపల్లి ఎస్ఐలు విజయేందర్, శ్రీనివాస్, వెంకట క్రిష్ణ, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన




**వేములవాడ, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ స్టేషన్ పరిధిలోని వట్టెంల గ్రామంలో ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వర్మరాం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని అప్పుడే క్షేమంగా గమ్యాన్ని చేరుకుంటారన్నారు. తల్లిదండ్రులు మైనర్‌లకు వాహనాలు ఎట్టిపరిస్థితిలో ఇవ్వరాదన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ వెహికిల్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపడం, రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలు నడవడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మదనయం సేవించి వాహనాలు నడవవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి చేపట్టాలి

**- సౌత్ సెంట్రల్ జోన్ మెకానికల్ డిఎంఎస్ సుధీర్ గణపతి రావు బైసరే**

**- ఇల్లందు క్లబ్‌లో రక్షణపై అవగాహన సమీక్ష సమావేశం**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి చేపట్టాలని సౌత్ సెంట్రల్ జోన్ మెకానికల్ డిఎంఎస్ సుధీర్ గణపతి రావు బైసరే సూచించారు. గోదావరిఖని బంగ్లాస్ ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో రక్షణపై అవగాహన సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సౌత్ సెంట్రల్ జోన్ మెకానికల్ డిఎంఎస్ సుధీర్ గణపతి రావు బైసరే హాజరయ్యారు. ఈ సమీక్షలో సింగరేణి డైరెక్టర్ పిఅండ్‌పి జివిరెడ్డి, సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ రీజియన్ 1 మైనింగ్ డిఎంఎస్ నోముల సంజీవ్ కుమార్, మెకానికల్ డిఎంఎస్ దిలీప్ కుమార్ సిపిఅండ్‌పి జిఎం సిహెచ్.నర్సింహా రావు, కార్పొరేట్ సేఫ్టీ జిఎం గురవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్షణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం సౌత్ సెంట్రల్ జోన్ మెకానికల్ డిఎంఎస్ సుధీర్ గణపతి రావు బైసరే మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్టుల్లో హెచ్ఇఎంఎం, హెవీ, ఎర్త్, మూవింగ్, మెషినరీలో నడిచే భారీ యంత్రాలపై తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, వీటిపై ప్రతీ ఒక్క కార్మికుడు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఉద్యోగి రక్షణపై అవగాహన కలిగి ఉండి బొగ్గు ఉత్పత్తులు జరపాలని సూచించారు. సమావేశంలో ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, వివిధ ఏరియాల జిఎంలు ఎ.మనోహర్, టివి.రావు, బల్లారి శ్రీనివాస రావు, కె.వెంకటేశ్వర్లు, రెన్యూ జిఎం ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్జీ రీజియన్ సేఫ్టీ జిఎం ఎస్.సాంబయ్య, ఏరియా ఇంజనీర్స్, ప్రాజెక్ట్ ఆఫీసర్స్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్స్, మెనేజర్స్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, ఓబి, హెచ్ఇఎంఎం ప్రతినిధులు, ఆపరేటర్స్, ఆఫ్ లోడింగ్ ఆపరేటర్స్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు తదితరులున్నారు.

## కరాటే పోటీలలో నైపుణ్యం ప్రదర్శించిన చిన్నారులను అభినందించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కరాటే పోటీలలో నైపుణ్యం ప్రదర్శించిన చిన్నారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అభినందించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణను ఇటీవల జరిగిన జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించినందుకు చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. మే 14న హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ ఓపెన్ కరాటే పోటీలలో బంగారు పతకాలు సాధించిన ఓదెల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 13 సంవత్సరాల విద్యార్థినీలు మండ సాత్విక, వర్షిత, 10 సంవత్సరాల మండ అక్షిత, సౌజన్య, అరిక్షేత, గోదావరిఖని సెక్రెడ్ హార్ట్‌కు చెందిన పల్లె అయాన్, మంచిపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన భవానీని కలెక్టర్ అభినందించి, వారికి మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. క్రీడలతోపాటు విద్యలో సైతం రాణించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఓదెల పాఠశాల ఇన్‌ఛార్జి లక్ష్మీనారాయణ, కరాటే మాస్టర్ రమేష్, డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె.మొండయ్య, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన వరిధాన్యం కొనుగోలు సమీక్ష సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో కలిసి మంగళవారం పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మెన్ దావ వసంత, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, జిల్లా అదనపు కలెక్టర్ లత, డిసిఎంఎస్ చైర్మెన్ శ్రీకాంత్‌రెడ్డి, జడ్పి వైస్‌చైర్మెన్ హరిచరణ్‌రావు, సంబంధితాధికారులు పాల్గొన్నారు.

## మే 17న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు

**- జడ్పి సీఈవో శ్రీనివాస్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మే 17న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు ఉదయం 10గంటలకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జడ్పి సీఈవో శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 17న ఉదయం 10గంటల నుంచి జడ్పి చైర్ మన్ పుట్ట మధూకర్ అధ్యక్షతన 1వ, 2వ, 4వ, 7వ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి 3వ, 5వ, 6వ స్థాయి కమిటీ సమావేశం సంబంధిత స్థాయి సంఘం అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు, ఈ సమావేశాలకు గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి సంబంధిత శాఖ జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జడ్పి సీఈవో ఆ ప్రకటనలో కోరారు.

## హత్య, ఆపై దొంగతనం కేసులో నిందితునికి జీవిత ఖైదు

**- తీర్పునిచ్చిన గోదావరిఖని అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** హత్య, ఆపై దొంగతనం కేసులో నిందితునికి జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ గోదావరిఖని అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు తీర్పునిచ్చింది. గోదావరిఖని చంద్రశేఖర్ నగర్‌లో జులై 15, 2017న తన ఇంట్లో నిద్రిస్తున్న కోట రాజేశ్వరిని అదే కాలనీకి చెందిన గుమ్మడి శ్రీకాంత్ ఆమె ఇంట్లోకి చొరబడి, రాజేశ్వరిని హత్య చేసి, ఆపై ఇంట్లో ఉన్న రెండు తులాల బంగారాన్ని అపహరించాడు. మృతురాలి భర్త కోట రాజయ్య ఫిర్యాదుతో అప్పటి గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ జి.రమేష్ బాబు కేసు నమోదు చేసుకొని గుమ్మడి శ్రీకాంత్‌ను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరిచారు. అప్పటి నుంచి కోర్టులో కొనసాగుతున్న ఈ కేసుకు తుది తీర్పు మంగళవారం వచ్చింది. ఇరువురి వాదనలు విన్న అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి టి.శ్రీనివాస రావు నిందితుడు గుమ్మడి శ్రీకాంత్‌కు జీవిత ఖైదు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కాగా నేరస్తునికి శిక్ష పడటానికి కృషి చేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గణపతి, టి.జ్యోతి రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ కొత్తకొండ శంకర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ అభినందించారు.